

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE


సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 06 | సంచిక 335 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 01, నవంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్



# కష్టకాలంలో.. కరెంట్ కోతలు





**డాక్టర్ బరిగెల శివ**
**జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్**

తుఫాను తీవ్రతలో వీధిలైట్ల విధ్వంసం.. - కరెంటు కోతలతో కళ్లదుటే కష్టాలు

రాష్ట్రంలో చాలా చోట్ల వెలగని వీధిలైట్లు

వీధిలైట్ల సమాను కొదువుగా ఉందని దాటవేస్తున్న సిబ్బంది

రాష్ట్ర విద్యుత్ శాఖలో ప్రజలకు అర్థం కాని నియమాలు

పలు జిల్లాలు తేరుకోవడానికి సమయం పడుతుంది

వీధిలైట్లు పూర్తిగా పోతున్నాయి

నాయకుల ఇండ్ల చుట్టూ వెదజిమ్ముతున్న వీధిలైట్లు

వ్యవసాయ కరెంటు కోతలతో పాటు కాసులు ఎక్కువ అవుతున్నాయి

సామాన్యులకు అందని వీధిలైట్లు సౌకర్యాలు

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలంగాణ రాష్ట్రంలో కరెంటు కోతలు తెచ్చిపెడుతున్న కష్టాలు అంతా ఇంతా కాదని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు.రాష్ట్రంలో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో కరెంటు కోతలతో పాటు వీధిలైట్ల సౌకర్యాలు పూర్తిగా నిలిపివేయబడినయని వాటిని సరి చేయుటకు ఎంత సమయం పడుతుందో అంచనా వేయలేకపోతున్నామన్నారు.చాలా చోట్ల వెలుగు ఇవ్వని వీధిలైట్లకు చెందిన కాలనీలు కోకోల్లం కలవన్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖలో కొత్త నియమాలు సంతరించుకొని ఇండ్లలోని కరెంటు సరఫరాకు రాష్ట్ర విద్యుత్ శాఖ వీధిలైట్ల కరెంటు సరఫరాకు మున్సిపాలిటీ సిబ్బంది రాష్ట్ర ప్రజలకు విద్యుత్ సరఫరాను అందించే కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు.గ్రామస్థాయి మొదలుకొని డివిజన్ స్థాయి మండల స్థాయి జిల్లాస్థాయి విద్యుత్ సౌకర్యాలలో అనేకచోట్ల అంతరాయాలు సంభవిస్తున్నాయని వాటి వల్ల ప్రజలు అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ శాఖల పరిధిలో వీధి కుక్కల బెరద ఎక్కువైపోతుండగా గల్లీ నుండి మొదలుకొని కాలనీల నుండి మొదలుకొని మున్సిపల్ శాఖల పరిధిలో చాలా చోట్ల వీధిలైట్లు వెలగకపోతుండగా ప్రజలు రోడ్లపైకి రావాలంటేనే భయాందోళన చెందుతున్నారని గుర్తు చేశారు.చోట మోట నాయకులు మొదలుకొని

- మిగతా 2లో..





## మొంథా తుపాను వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే

జై భీమ్ న్యూస్ (హన్మకొండ)

ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో మొంథా తుపాను వల్ల సంభవించిన వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే చేశారు. వరదల వల్ల ఆయా ప్రాంతాల్లో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి , పొన్నం ప్రభాకర్ , సలహాదారు వేం నరేందర్ రెడ్డి కలిసి ఏరియల్ పరిశీలన చేశారు.

## రూ.1,032 కోట్లు ఒకేసారి విడుదలకు డిప్యూటీ సీఎం ఆదేశం

జై భీమ్ న్యూస్ (హైదరాబాద్) :

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలతో ఆర్థిక శాఖ రూ.1,031 కోట్లు విడుదల చేశారు.ఉద్యోగుల బకాయిలు 712 కోట్లు క్లియర్ పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖల బిల్లులు 320 కోట్లు విడుదల చేశారు.ఆర్ అండ్ బి శాఖ 95 కోట్లు (3,610 బిల్లులు, 10 లక్షల లోపు),పంచాయతీరాజ్, గ్రామీణ స్థానిక సంస్థలు 225 కోట్లు (43,364 బిల్లులు),ప్రభుత్వం నిర్ణయం,10 లక్షల లోపు ఉన్న అన్ని పెండింగ్ బిల్లులను క్లియర్ చేయడం. సమీక్షలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు.



## వరద ప్రభావిత ప్రాంతాలపై సీఎం రేవంత్ సమీక్ష

2

ప్రతి రూపాయి కేంద్రం నుంచి రాబట్టుకుంటాం : సీఎం రేవంత్ రెడ్డి







## నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అజారుద్దీన్

జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర మంత్రిగా మహమ్మద్ అజారుద్దీన్ పదవీ స్వీకార ప్రమాణ కార్యక్రమానికి హాజరయ్యారు. రాజ్ భవన్ దర్బార్ హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మహమ్మద్ అజారుద్దీన్ తో ప్రమాణం చేయించారు. నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అజారుద్దీన్ కి ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో పాటు మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# కష్ట కాలంలో కరెంటు కోతలు

మొదటి పేజీ తరువాయి

మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది నాయకులకు అనుకూలమైన చోట వీధిలైట్లను వెలిగిస్తూ నాయకులకు నచ్చని చోట్ల వీధిలైట్లను పూర్తిగా మూసివేస్తున్నారని వాటిని సరిచేయడానికి పలుమార్లు వినతులు వస్తున్నప్పటికీ విద్యుత్ శాఖలో వీధిలైట్లకు సంబంధించిన సరిపడా సమానులేదంటూ దాటవేస్తూ నేటికీ వీధిలైట్లను వెలిగించడంలో నెలల తరబడి అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో అన్ని సబ్స్టేషన్ల వారీగా వినియోగంలో ఉంటున్న విద్యుత్తు ఎక్కువగా ఎవరెవరికి వాడబడుతుందో అంచనా వేయాల్సి ఉందన్నారు.రాష్ట్రం ఉత్పత్తి చేస్తున్న ఖరీదైన మెగావాట్ల విద్యుత్తు రాష్ట్రం ఉపయోగిస్తున్న మెగావాట్ల విద్యుత్కు ఎంత తేడా కనిపిస్తుందో ప్రజలు గమనించాలన్నారు.వీధిలైట్ల వెలుతురుకు నోచుకోని ఏరియాలను విద్యుత్ శాఖలకు అప్పగించాలని సూచించారు.నాయకులకు కాంట్రాక్టు పనుల పైన ఉన్న శ్రద్ధ ప్రజలకు వెలుతురునివ్వడంలో లేదని స్పష్టంగా తేలిపోతుండడంతో ప్రభుత్వ పక్షం ప్రతిపక్షం అంటూ సమానత్వాన్ని చూపెట్టకుండా ప్రభుత్వ పక్షానికి ఒకలా ప్రతిపక్షానికి మరోలా సిబ్బందులు పనిచేస్తూ వీధిలైట్లు వెలుతురును గాలికి వదిలేస్తున్నారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇండ్లలో ఉపయోగిస్తున్న కరెంటు బిల్లులు విపరీతంగా పెరిగిపోతున్నాయని యూనిట్ ఖర్చుకు ప్రజలు తట్టుకోలేకపోతున్నారని అన్నారు.పరిశ్రమలను దృష్టిలో పెట్టుకొని ప్రైవేట్ సంస్థలను దృష్టిలో పెట్టుకొని యూనిట్ ఖర్చులను పెంచినప్పటికీ అట్టి ఖర్చుల భారం మధ్యతరగతి సామాన్య కుటుంబాలపై పెచ్చుగా పడుతుందన్నారు. ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో విద్యుత్ శాఖలో విచిత్రమైన ఆంక్షలు సాగుతున్నాయని అన్నారు.వీధిలైట్లు మున్సిపల్ శాఖల పరిధిలో ఇండ్ల కరెంటు విద్యుత్ శాఖ పరిధిలో కొనసాగుతుండడం ప్రజలకు ఏమాత్రం అర్థం కాకుండా ప్రభుత్వ శాఖల వీధిలైట్లకు చెందిన హెల్ప్ లైన్ సహాయక చర్యలను చాలా చోట్ల నిలిపివేస్తున్నారని దానివల్ల ప్రజల విమర్శలు నేరుగా ప్రభుత్వంపై పడుతున్నాయన్నారు. కొన్నిచోట్ల సంవత్సర కాలం పాటు వెలుగునివ్వని వీధిలైట్ల సంగతేందంటూ సూటిగా ప్రశ్నించారు.పేదల కాలనీలలో వీధిలైట్ల వెలుతురు కొరత హెచ్చుగా కనిపిస్తుంది అన్నారు.నాయకులు చెప్పేది సిబ్బంది వింటున్నారు తప్ప ప్రజలకు వీధిలైట్ల సౌకర్యం కల్పిస్తామని భరోసా ఎక్కడ కనబడడం లేదన్నారు.పదుల సంఖ్యలో వినతులు అందుతున్నప్పటికిని వీధిలైట్ల వెలుగులు మాత్రం నిశ్చల స్థితిలో ఉండిపోతుందని దానివల్ల ప్రజలు రాత్రి వేళల్లో అనేక రకాల ఇబ్బందులు పడాల్సి వస్తుంది అన్నారు.రాష్ట్రంలో పరిశ్రమలు ప్రభుత్వ కార్యాలయాలు కరెంట్ బిల్లులు కట్టడం లేదని హెచ్చరించారు.కరెంటు యూనిటీ చార్జీలు మోతకోలుగా పెరుగుతున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారన్నారు.కరెంటు సరఫరాల అంతరాయాలను గుర్తించడానికి కొత్తరకపు ఆప్ ను వినియోగంలోనికి తీసుకురావడానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సబ్ స్టేషన్ ల వారిగా 20 నుండి 25 లక్షలు రూపాయల వసూళ్లకు పాల్పడుతున్నట్లు ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు అన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు సౌకర్యం పొందుకుంటున్న ప్రజల సంఖ్య నిరార్ధకముగా మారిపోతుందన్నారు.ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు గతంలో మాదిరిగానే విద్యుత్ దోపిడికి పాల్పడుతున్నట్లుగా రాష్ట్ర ప్రజలు విమర్శిస్తున్నారని అన్నారు.కరెంటు కోతల్లో వీధిలైట్ల వెలుతురు అందించడంలో రాష్ట్ర విద్యుత్ శాఖ వేధింపులు పరాకాష్టకు చేరినాయని వాటిని ప్రభుత్వం అధికార యంత్రాంగం పట్టించుకోవడంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని వహిస్తున్నారన్నారు.ఒకవైపు తుఫాను సృష్టించిన నష్టం మరోవైపు వీధిలైట్ల కరెంటు వెలుతురు కోరత ప్రజలను అనుకోకుండానే అన్ని విధాల ఇబ్బందుల్లోనికి నెట్టి వేస్తుందన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలపై సీఎం రేవంత్ సమీక్ష

### ప్రతి రూపాయి కేంద్రం నుంచి రాబట్టుకుంటాం : సీఎం రేవంత్ రెడ్డి




**హన్మకొండ, అక్టోబర్ 31 (జై భీమ్ న్యూస్)**

మొంథా తుపాను ప్రభావంతో రాష్ట్రంలోని 12 జిల్లాల్లో తీవ్ర నష్టం సంభవించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే, పర్యటన అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో వరదలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ – ప్రజాప్రతినిధుల వద్దకు వచ్చిన నివేదికలను కలెక్టర్లకు పంపించాలని, అన్ని జిల్లాల నివేదికలను సమీకరించి కేంద్రానికి పంపాల్సి ఉంటుందని పేర్కొన్నారు. తుపాను కారణంగా జరిగిన ప్రాణనష్టం, పశు సంపద నష్టం, పంట నష్టం, ఆస్తి నష్టం, రోడ్ల దెబ్బతినడం వంటి వివరాలను ఖచ్చితంగా సేకరించాలని ఆదేశించారు. నష్టాన్ని అంచనా వేసి కేంద్రానికి నిర్ణీత విధానంలో నివేదించాలన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేలు చొప్పున పరిహారం చెల్లించాలని, ఇళ్ల మునుగుదారి బాధితులకు రూ.15 వేల చొప్పున పరిహారం అందించాలని సీఎం ఆదేశించారు. పశుసంపద నష్టపోయిన వారికి కూడా పరిహారం ఇవ్వాలని సూచించారు. ఇసుక మేటలు ఏర్పడిన ప్రాంతాల్లో ఎన్ఆర్ఈజీఎస్ కింద సహాయం అందించాలన్నారు. వరదల్లో చనిపోయిన వారి వివరాలు సేకరించి, కుటుంబాలకు పరిహారం అందించాలని అధికారులను ఆదేశించారు. గుడిసెలు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇళ్లు కేటాయించాలని సూచించారు. వరంగల్‌లో చెరువుల పరిధిలో ఆక్రమణలు ఉన్నాయా అని పరిశీలించాలని, శాఖల మధ్య సమన్వయం లేక సమస్యలు పెరుగుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు. తాత్కాలిక చర్యలకే పరిమితం కాకుండా శాశ్వత పరిష్కారాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వరంగల్ నగరంలో డ్రైనేజ్, రోడ్లు, అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని, స్మార్ట్ సిటీ నిధులను సమర్థంగా వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ విధానం మారిందని అధికారులు గుర్తించాలన్నారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. కేంద్రం నుంచి రావాల్సిన ప్రతి రూపాయి రాబట్టుకుంటాం. ధనిక రాష్ట్రమని చెప్పి కేంద్రం ఇవ్వాల్సిన నిధులు వదిలిపెట్టం, అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కావాల్సిన సహాయం, వనరులపై కూడా ఆలోచించాలని అధికారులకు సూచించారు. వరంగల్ సహా అన్ని వరద ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ ఉపశమనంతోపాటు శాశ్వత చర్యలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# టెక్నాలజీ ఎంత అవసరమో..అంత డేంజర్

### డీప్‌ఫేక్‌తో జాగ్రత్తగా ఉండాల్సిందే
### యూనిటీఫర్ రన్‌లో పాల్గొన్న నటుడు చిరంజీవి

**హైదరాబాద్,అక్టోబర్31(జై భీమ్ న్యూస్):**

డీప్‌ఫేక్‌పై మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. డీప్‌ఫేక్ అనేది పెద్ద గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. ఇప్పటికే ఈ అంశాన్ని పోలీసుల దృష్టికి తీసుకువెళ్ళానని.. డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ సీపీ సజ్జనార్‌లు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారని తెలిపారు. ఈ కేసును సీపీ సజ్జనార్ స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. పోలీసు వ్యవస్థ చాలా బలంగా ఉందని.. ప్రజలకు పోలీసులు అండగా ఉన్నారని తెలిపారు. ఎవరూ డీప్‌ఫేక్, సైబర్ నేరాలకు భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. పెరుగుతున్న టెక్నాలజీని ఆహ్వానించాలని... కానీ దాని వల్ల ముప్పు కూడా ఉందన్నారు. ప్రభుత్వాలు కూడా దీనిపై ప్రత్యేక చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. లేదంటే భవిష్యత్‌లో మరిన్ని ఇబ్బందులు ఎదురుకునే అవకాశం ఉంటుందని మెగాస్టార్ చిరంజీవి పేర్కొన్నారు. మెగాస్టార్ చిరంజీవి డీప్‌ఫేక్ అంశాన్ని సీరియస్ తీసుకున్నామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. డీప్‌ఫేక్ కేసులో సైబర్ నేరస్తుల మూలాలపై ఫోకస్ పెట్టినట్లు చెప్పారు. సైబర్ నేరాల పట్ల ఆందోళనకు గురికావద్దని అన్నారు. ప్రజల్లో ఎంతో అవగాహన తీసుకువస్తున్నామని.. అయినప్పటికీ డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్మెంట్, ఇతర సైబర్ మోసాలకు గురవుతున్నారని తెలిపారు. పిల్లలు 5 వేలు, 10 వేల కోసం సైబర్ నేరస్తులకు మ్యూల్ అకౌంట్స్ ఇస్తున్నారని.. దీని వల్ల పెద్దలు కూడా కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని సీపీ వెల్లడించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన టాస్క్ ఫోర్స్ శ్రీకాంత్ గౌడ్‌ను సస్పెండ్ చేశామన్నారు. ప్రస్తుతం నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఉప్పలపాటి సతీష్‌పై సీఐడీ, జీఎస్టీ కేసులు ఉన్నాయన్నారు. నిందితుల కోసం ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేశామని.. త్వరలో నిందితులను పట్టుకుంటామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ఇదిలావుంటే రాష్ట్ర ఏక్తా దివస్ 2025లో భాగంగా నె÷–లకెస్ రోడ్డులోని పీపుల్స్ ఎ÷–లాజాలో 'ఐక్యత రన్'ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ నటుడు చిరంజీవి హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. టీ హబ్ వద్ద నిర్వహించిన 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమంలో మాదాపూర్ డీసీపీ రితిరాజ్ పాల్గొన్నారు. ఇతర ప్రాంతాల్లోనూ నిర్వహించిన కార్యక్రమాల్లో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## పెరుగు వల్ల ఇన్ని ప్రయోజనాలు ఉంటాయా?

పేగులకు మంచిది: పెరుగు లోని ప్రోబయోటిక్స్ పేగులు బాగా పనిచేయడానికి సహాయపడుతుంటాయి. కడుపు ఉబ్బరాన్ని తగ్గించే శక్తి కూడా ఈ పెరుగుకు ఉంటుంది. మానసిక ఒత్తిడి: పెరుగులోని యాంటీఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు, ప్రోబయోటిక్‌లు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. ఒత్తిడిని కలిగించే కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తిని పెరుగు తగ్గిస్తుంది. ఈ హార్మోన్ నియంత్రణలో ఉంటే బరువు తగ్గుతుంటారు. జ్ఞాపకశక్తి మెరుగుదల: జ్ఞాపకశక్తిని పెంచుకోవాలనుకుంటే ప్రతిరోజూ పెరుగు తినాలి అంటున్నారు నిపుణులు. పెరుగులోని కాల్షియం, విటమిన్ డి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి సహాయం చేస్తుంది. చర్మ సంరక్షణ: పెరుగు తినేవారి చర్మం పొడిబారకుండా ఉంటుంది. తేమ వల్ల యవ్వనంగా కనిపిస్తారు కూడా. దురద ఉంటే కూడా పెరుగు తినడం వల్ల ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు అంటున్నారు నిపుణులు. పెరుగులోని జింక్, విటమిన్ సి, కాల్షియం చర్మానికి ఎంతో మేలు చేస్తుంటాయి. ఎముకలు, దంతాల బలం : ఎముకలు, దంతాలను బలోపేతం చేస్తుంది ఈ పెరుగు. వీటికి అవసరమైన ఫాస్పరస్, కాల్షియం లు కూడా ఇందులో ఉంటాయి. దీన్ని ప్రతిరోజూ తినడం వల్ల దంతాలు చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి. ఎముకలను కూడా బలోపేతం చేయడం వల్ల కీళ్లనొప్పులు రాకుండా నిరోధించుకోవచ్చు. బిపి %డ% షుగర్ నియంత్రణ: పెరుగులోని పోషకాలు సులభంగా జీర్ణం అవడానికి కూడా ఈ పెరుగు ఉపయోగపడుతుంది. దీనిలోని ప్రోటీన్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. పెరుగులో ఉండే మెగ్నీషియం అధిక రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యం: ప్రతిరోజూ పెరుగు తీసుకునే వారికి కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి అంటున్నారు నిపుణులు. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. మెదడుకు మంచిది: పెరుగులో ఉండే ప్రోటీన్ మెదడు కణాల పెరుగుదల , నిర్వహణకు సహాయపడుతుంది అంటున్నారు నిపుణులు. పెరుగు, పంచదార రెండింటినీ కలిపి తింటే మెదడుకు మంచిదట. ఎందుకంటే పెరుగుతో పాటు పంచదార తిన్నప్పుడు లభించే గ్లూకోజ్ మెదడు శక్తిని పెంచడానికి మరింత సహాయపడుతుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది పెరుగు. ఇందులోని టైరోసిన్ వంటి అమైనో ఆమ్లాలు మెదడులో డోపమైన్, సెరోటోనిన్, నోర్‌పైన్‌ఫ్రైన్ వంటి హార్మోన్‌లను నియంత్రిస్తాయి.

# లోబీపీతో ఇబ్బందిపడుతున్నారా..!

ప్రస్తుత రోజుల్లో జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా రక్తపోటు సమస్య వేగంగా పెరుగుతోంది. శరీరం సాధారణ రక్తపోటు 120/80ఎఎంహ్ర ఉండాలి. కానీ అది 90/60ఎఎంహ్ర కంటే తక్కువగా ఉంటే అది తక్కువ రక్తపోటు గా పరిగణించబడుతుంది. ఈ స్థితిలో తల తిరగడం, కళ్ల ముందు చీకటి, తలనొప్పి, వాంతులు–వికారం, అలసట, బలహీనత వంటి లక్షణాలు కనిపించడం ప్రారంభిస్తాయి. సరైన సమయంలో బీపీని నియంత్రించుకోకపోతే గుండెపోటు, పక్షవాతం వంటి ప్రమాదకరమైన, ప్రాణాంతకమైన సమస్యలు వస్తాయి. ఇటువంటి పరిస్థితిలో కొన్ని ఆయుర్వేద నివారణలు తక్కువ రక్తపోటును నియంత్రించడంలో మీకు సహాయపడతాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం..! కల్లు ఉప్పు: రక్తపోటు తక్కువగా ఉంటే మీరు దానిని నియంత్రించడానికి కల్లు ఉప్పును ఉపయోగించవచ్చు. ఇందులో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. అకస్మాత్తుగా బీపీ తగ్గితే అర టీస్పూన్ కల్లు ఉప్పును గ్లాసు నీటిలో కలిపి తాగితే పరిస్థితి అదుపులో ఉంటుంది. తులసి ఆకులు: తక్కువ రక్తపోటు సమస్యలో తులసి ఆకులు ప్రయోజనకరంగా పరిగణించబడతాయి. బీపీని నియంత్రించే విటమిన్ సి, పొటాషియం, మెగ్నీషియం సమృద్ధిగా ఉండే ఈ ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో బీపీ తక్కువగా ఉంటే 4–5 తులసి ఆకులను నమలడం వల్ల తక్షణ ఉపశమనం పొందవచ్చు.నల్ల మిరియాలు: తక్కువ రక్తపోటు సమస్యను వదిలించుకోవడానికి నల్ల మిరియాలు ఉపయోగించడం కూడా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. తక్కువ, అధిక దీా పరిస్థితులలో ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. మీ రక్తపోటు అకస్మాత్తుగా తగ్గినట్లయితే గోరువెచ్చని నీటిలో ఎండుమిర్చి కలపండి. తినండి. రోజుకు రెండు గ్రాముల కంటే ఎక్కువ ఎండుమిర్చి తినకూడదు. అశ్వగంధ: అశ్వగంధ అనేక రకాల సమస్యలలో ఉపయోగించబడుతుంది. బిపి తక్కువగా ఉన్నప్పటికీ అశ్వగంధ వినియోగం ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో ఉండే పోషకాలు, గుణాలు రక్తపోటును అదుపులో ఉంచుతాయి. ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో ఒక చెంచా అశ్వగంధ పొడిని కలుపుకుని తాగితే బీపీ అదుపులో ఉంటుంది.

# కాల్చిన మొక్కజొన్నలను తింటే క్యాన్సర్ వస్తుందా ?

వర్షాకాలం రావడంతోనే.. మార్కెట్లో మొక్కజొన్నలు దర్శనమిస్తాయి. ఓ పక్క వర్షం పడుతూ ఉంటే.. అప్పుడే బొగ్గులపై కాల్చిన కంకులను వేడి వేడిగా తింటూ.. ఆ వెదర్ ను ఎంజాయ్ చేస్తూ ఉంటారు. తెల్ల మొక్కజొన్న, ఎర్రమొక్కజొన్నలతో పాటు.. స్వీట్ కార్న్ లు కూడా ఈ సమయంలోనే వస్తాయి. మొక్కజొన్నల్లో పిండి పదార్థం ఎక్కువగా ఉంటుంది. అలాగే ఫైబర్ కూడా లభిస్తుంది. ఇంకా ఎన్నో పోషకాలు కూడా ఉన్నాయి. సీజన్ వారీగా వచ్చే మొక్కజొన్నను తినడం వల్ల ఆరోగ్యానికి చాలా మేలు జరుగుతుంది. కంటిచూపును మెరుగుపరచడంలో, రక్తహీనతను తగ్గించడంలో, జీర్ణశక్తిని పెంచడంలో, మలబద్ధకాన్ని తగ్గించడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో, క్యాన్సర్ బారిన పడకుండా కాపాడటంలో మొక్కజొన్న కంకులు సహాయపడుతాయి.కాగా.. నిప్పులపై కాల్చి తినే మొక్కజొన్నలకు రుచి ఎక్కువంటారు. నిజంగానే వాటి రుచే వేరు. అందుకే ఎక్కువమంది వీటిని తినేందుకే మొగ్గుచూపుతారు. ఉడికించడం వల్ల మొక్కజొన్న గింజల్లో ఉండే తీపి తగ్గిపోతుంది. అందుకే కాల్చిన కంకులనే తినడానికి ఇష్టపడతారు. రోడ్ల పక్కన, దూరప్రాంతాలకు వెళ్లేటపుడు హైవేల పక్కన అప్పటికప్పుడు కాల్చిన మొక్కజొన్నలను అమ్ముతుంటారు. అయితే కాల్చిన మొక్కజొన్నలను తింటే ఆరోగ్యానికి హాని జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. చైనా దేశ శాస్త్రవేత్తలు ఇటీవల 405 మంది పిల్లలపై జరిపిన పరిశోధనలో ఈ విషయాలు వెల్లడయ్యాయట. వరుసగా 16 రోజుల పాటు పిల్లలకు కాల్చిన మొక్కజొన్న కంకులను పెట్టి.. వారిపై పరిశోధనలు చేశారు. కాల్చిన కంకులను తినడం వల్ల దంతాలపై ఉండే ఎనామిల్ దెబ్బతింటుందని నిపుణులు తెలియజేశారు. కంకులను కాల్చడం వల్ల వాటి నుంచి ఫ్లోరిన్ అనే పదార్థం ఎక్కువగా విడుదలై.. అది దంతాలపై ఉండే ఎనామిల్ ను దెబ్బతీస్తుందని నిపుణులు తెలియజేశారు. శరీరంలో కూడా చెడు కొలెస్ట్రాల్ పెరిగి మంచి కొలెస్ట్రాల్ తగ్గుతుంది. శరీరంలో ఉండే కణాలు క్యాన్సర్ కణాలుగా మారే అవకాశం కూడా ఉన్నట్లు పరిశోధకులు తెలిపారు. శరీరంలో ఫ్రీ రాడికల్స్ స్థాయిలు పెరిగి.. క్యాన్సర్ తో పాటు వివిధ రకాల దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉందని కూడా వెల్లడించారు. కాబట్టి వీలైనంత వరకూ కాల్చిన కంకులను తినకపోవడమే ఆరోగ్యానికి మంచిదని చెబుతున్నారు. ఉడికించిన మొక్కజొన్న తినడం వల్ల ఆరోగ్యానికి మంచే జరుగుతుంది తప్ప ఎలాంటి అనారోగ్యం ఉండదంటున్నారు. ఎప్పుడైనా ఒకసారి కాల్చిన మొక్కజొన్నలను తినవచ్చట.

# తెలంగాణలో పలువురు ఐఏఎస్‌ల బదిలీ

**హైదరాబాద్,అక్టోబర్31(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఎనిమిది మంది ఐఏఎస్ అధికారుల్ని బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. అభివృద్ధి సంక్షేమ పనుల అమలు విభాగం ప్రత్యేక కార్యదర్శిగా సైదులుకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది.ఫ్లాగ్‌షిప్ అభివృద్ధి, సంక్షేమ పనుల అమలు విభాగం ప్రత్యేక సీఎస్‌గా సవ్యసాచి ఘోష్ నియమితులయ్యారు. అలాగే, సంక్షేమశాఖ ప్రత్యేక సీఎస్‌గానూ ఆయన కొనసాగనున్నారు. గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి, కమిషనర్‌గా అనితా రామచంద్రన్‌కు అదనపు బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. రవాణాశాఖ కమిషనర్‌గా కె.ఇలంబర్తిని నియమించిన ప్రభుత్వం.. పశుసంవర్ధక శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలను ఆయనకు అప్పగించింది. మెట్రోపాలిటన్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్యదర్శి బాధ్యతలు సీఎస్ వద్దే ఉంచింది. జీఏడీ కార్యదర్శిగా ఇ.శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు ఇచ్చింది. టీజీ ఆయిల్‌ఫెడ్ ఎండీగా యాస్మిన్ బాషాకు అదనపు బాధ్యతలు అప్పగించిన సర్కార్.. ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్‌గా జి.జితేందర్‌రెడ్డిని నియమించింది. అలాగే, ఎస్సీ సహకార సంస్థ ఎండీగా ఆయనకు అదనపు బాధ్యతలను అప్పగించింది.

# వరదలో కొట్టుకుపోయిన యువతి మృతదేహం లభ్యం

### కన్నీరుమున్నీరైన కుటుంబ సభ్యులు

**జనగామ,అక్టోబర్31(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొంథా తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురిశాయి. కుండపోత వర్షాలతో రాష్ట్రం తడిసి ముద్దయింది. భారీ వరదలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కుంటలు, చెరువులు నిండిపోయి ఉధృతంగా ప్రవహించాయి. ఈ క్రమంలోనే జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తిమ్మంపేట శివారులో వరదల్లో గురువారం ప్రేమ జంట గల్లంతయ్యింది. బోళ్లమత్తడి వద్ద ప్రేమికులు బరిగెల శివకుమార్, బక్క శ్రావ్య బైక్‌తో సహా నీటిలో కొట్టుకుపోయారు. ప్రవాహంలో కొట్టుకుపోతున్న శివకుమార్ చెట్టు కొమ్మను పట్టుకుని బయటపడగా.. శ్రావ్య గల్లంతయ్యింది. వరదల్లో గల్లంతైన యువతి మృతదేహం శుక్రవారం లభ్యమయింది. జిల్లాలోని శంకర్ తండా సమీపంలోని కుంటలో శ్రావ్య మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. అక్కడికి చేరుకున్న పోలీసు అధికారులు.. మృతదేహాన్ని స్వగ్రామం దమన్నపేటకు తరలించారు. దీంతో ఆ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రియురాలి మృతితో ప్రియుడి రోదించిన తీరు అందరినీ కంటతడి పెట్టించింది. యువతి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు

# సంపాదకీయం

## వరద సహాయక చర్యల్లో వైఫల్యం !

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, అజారుద్దీన్‌కు మంత్రి పదవి..ఈ రెండే కాంగ్రెస్ ప్రభుత్వ ఎజెండాలో ఉన్నాయా అన్న అనుమానం కలుగుతోంది. మొంథా తుఫాన్‌తో రాష్ట్రం విలవిల్లాడినా, వరంగల్ నగరం మునిగి ప్రజలంతా నీటి పాలయినా ఎక్కడా సహాయక చర్యలు సక్రమంగా లేవు. రెండు రోజులపాటు, ఇల్లూ వాకిలి వదిలి వెళ్లిన ప్రజలు ఇంటికి వచ్చే వరకు సర్వం కొట్టుకు పోయింది. అయినా వారి ఇళ్లను శుభ్రం చేసు కోవాలంటే నీరు లేదు. తాగడానికి నీళ్లు లేవు. భోజనం సంతగి వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఉన్నదంతా ఊడ్చుకుపోయినా వారిని ఆదుకునేందుకు ఎవ్వరూ కానరాలేదు. గోపాలపురం, భీమారం పరిధిలోని కాలనీ ప్రజల వ్యధ అంతాఇంతా కాదు. ఎపిలో సిఎం చంద్రబాబు, ఆయన మంత్రులు, అధికారులు నిముష నిముషానికి సమీక్షించి ప్రజలకు అండగా నిలిచారు. తుఫాన్ తీరం దాటిన తెలలవారే చంద్రబాబు బాధజత ప్రాంతాల్లో పర్యటించారు. మంత్రులు పర్యటించారు. కానీ ఓరుగల్లులో అలాంటి పరిస్తితి కానరాలేదు. తెలంగాణలో మాత్రం అలాలేదు. మంత్రులు అందరూ జూబ్లీహిల్స్‌లో ఊరేగితే రాష్ట్రంలో పాలన పరిస్థితి, ప్రజల పరిస్థితి ఏంటని వరంగల్ ముంపు ప్రాంతాలను చూస్తే అర్థం అవుతుంది. మంత్రులు కోరుకుంటే హెలికాప్టర్లు వస్తాయి.. ప్రజలు ఆపదలో ఉంటే మాత్రం రావా అని ప్రజలే నిలదీస్తున్నారు. హనుమకొండ, జులైవాడలో భారీగా కురిసిన వర్షానికి నీట మునిగిన కాలనీలతో పాటు అమరావతి నగర్, సమ్మయ్య నగర్, 100 ఫీట్ రోడ్డులో ఉధృతంగా ప్రవహిస్తున్న వరద ఉధృతిని పరిశీలించేందుకు మంత్రులు ఎవ్వరూ రాకపోవడం వింతే. మొంథా వరద బీభత్సంతో గ్రేటర్ వరంగల్ పరిధిలోని అనేక కాలనీలు నీటి మునిగి, నగరం జల దిగ్బంధం అయింది. నిత్యావసర వస్తువులు సహా, విలువైన టీవీ, బీరువాలు సైతం నీట మిగిని ఆస్తి నష్టం వాటిల్లింది. వృద్ధులు, వికలాంగులు, బాలింతలు రాత్రంతా నీటమునిగిన ఇళ్లల్లోనే గడిపారు. తుఫాన్ తీవ్రతను ముందస్తుగా గ్రహించి అంచనా వేయడంలో, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం లో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. తక్షణమే నీటి మునిగిన ప్రాంతాల్లో ఆస్తి నష్టం అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాల్సి ఉంది.సమ్మయ్య నగర్ పూర్తిగా నీట మునిగి ప్రజలు సర్వం కోల్పోవడం జరిగింది. ఆవులు, గేదెలు, పశువులు అరుస్తూ వరదల్లో కొట్టుకుపోవడం వాటి యజమానులను కలిచి వేసింది. ఆస్తి నష్టంతో పాటు పశు పక్షాదుల ప్రాణ నష్టం కూడా భారీగా వాటిల్లే ప్రమాదం ఉంది. మొంథా తుఫాన్ దూసుకొస్తుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినాముందస్తు చర్యలు తీసుకోవడంల ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ సమయంలో ఒక్క జిల్లాకు ఒక్కో మంత్రి ఇంచార్జీగా ఉండి.. వరద ప్రాంత ప్రజలకు రక్షణగా ఉండాలి. ఇన్‌ఛార్జ్ మంత్రిగా ఉన్న వారితో సహా జిల్లాలకు చెందిన మంత్రులు కూడా పెద్దగా ప్రభావం చూపలేదు. లోతట్టు ప్రాంతాల ప్రజల జీవనం కూడా దుర్భరంగా మారింది. శివనగర్, మైసయ్య నగర్, ఆర్ఎస్ నగర్, చింతల్ ప్రాంతాల్లోని అనేక కాలనీలు పూర్తిగా జలమయమయ్యాయి. ముఖ్యంగా శివనగర్ మరియు మైసయ్య నగర్లలోని ఇళ్లలోకి వరద నీరు భారీగా చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇండ్లలోని గృహోపకరణాలు, నిత్యావసర వస్తువులు అన్నీ నీటిలో తడిచి ముద్దయ్యాయి. రాత్రంతా నిద్రలేని రాత్రులు గడిపి, ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. వరద బాధితులను దృష్టిలో ఉంచుకుని అధికారులు శివనగర్‌లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. ముంపు ప్రాంతాల్లో బల్దియా పారిశుధ్య కార్మికులు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. రోడ్లమీద, డ్రైనేజీ, నాలాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. ఇకపోతే భారీ వర్షాలు, వరదలతో భీభత్సం సృష్టించిన మొంథా తుఫాన్ అన్నదాతల ఆశలపై పిడుగు పాటుగా మారింది. చేతికొచ్చిన పంటలు నేలపాలు కావడంతో ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులు తీవ్ర ఆందోళనలో మునిగిపోయారు. కేవలం పంటలే కాక, లోతట్టు ప్రాంతాల ప్రజల జీవితాలు కూడా వరదనీటిలో చిక్కుకుపోయాయి. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 17వ డివిజన్‌లోని విలీన గ్రామాల రైతులను తుఫాన్ నిండా ముంచింది. కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట పొలాలన్నీ చెరువులను తలపిస్తూ పూర్తిగా నేలకొరిగాయి. అలాగే, ఖిలా వరంగల్‌లో పరిస్థితి మరింత దారుణంగా మారింది. వందల ఎకరాల్లో పండించిన ఆకుకూరలు, కూరగాయల తోటలు ఏకంగా 6 అడుగుల నీటి కింద మునిగిపోయాయి. కోట ప్రాంతంలో రైతులు తమ సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డారు. కళ్ల ముందు పంట నాశనం కావడంతో, వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కష్టపడి సాగు చేసిన పంట వారం రోజుల్లో చేతికి వస్తది అనుకున్న అన్నదాతల ఆశ అడియోసలైంది. మొత్తం తుఫాన్‌కు ఆహుతి కావడంతో, ఆపదలో ఉన్న తమను ఆదుకోవాలని, కనీసం పెట్టుబడికైనా సాయం చేయాలని వారు కోరుకుంటున్నారు. ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. పరిస్థితి ఇలా ఉంటే శుక్రవారం వరంగల్ పర్యటనకు సిఎం రేవంత్ రెడ్డి వస్తున్నారు. అయితే మంత్రులు ఇటుపై దృష్టి పెట్టి ముందస్తు హెచ్చరికలు చేసివుంటే..ప్రజలను సరుక్షిత ప్రాంతాలకు తరలించివుంటే నష్టం తగ్గించగలిగే వారు. ఇప్పటికైనా ఆపన్నులను ఆదుకోవాలి. సర్వం కోల్పోయిన వారికి వంటసామాన్లు సహా అన్ని కొని ఇవ్వాలి. రైతులను ఆదుకోవాలి.తడిసిన ధన్యం వెంటనే కొనుగోలు చేయాలి.

## ఒంగోలు పట్టణ వ్యాపారుల లబోదిబో

**వరదలతో పూర్తిగా కొట్టుకుపోయిన సరుకు**

**ఆదుకోవాలని ప్రభుత్వానికి వేడుకోలు**

**ఒంగోలు,అక్టోబర్31(జై భీమ్ న్యూస్):**

మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు ఉమ్మడి ప్రకాశం జిల్లాను అతలాకుతలం చేశాయి. అన్నదాతలతో పాటు, సామాన్యులు కూడా దెబ్బతిన్నారు. ముఖ్యంగా వీధి వ్యాపారుల అవస్థలు చెప్పలేం. ఒక్కొక్కరిదీ ఒక్కో దీనగాథగా ఉంది. చిరు వ్యాపారులను తుఫాన్ వర్షం నిలువునా ముంచింది. జిల్లా కేంద్రం ఒంగోలు నగరంలో ఊహించని విధంగా భారీఎత్తున వరద నీరు ముంచెత్తడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. కిరణా సామగ్రి విక్రయదారులు, దర్జీలు, తినుబండరాలు అమ్మేవారు, మోటారు మెకానిక్‌లు ఇలా చేతివృత్తులదారు లందరూ తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారంతా విజ్ఞప్తి చేస్తున్నారు. అల్పపీడనం, అనంతరం మొంథా తుపాను ప్రభావంతో గత పది రోజులుగా కురిసిన భారీ వర్షాలతో వ్యాపారాలు అంతంతమాత్రంగా సాగాయి. వర్షాలకు జన సంచారం తగ్గి అమ్మకాలు సాగక చిరు వ్యాపారులకు పూట గడవని పరిస్థితి నెలకొంది.చాలామంది దుకాణం ఒకచోట, నివాసం మరోచోట ఉండటంతో సామగ్రిని భద్రపరచుకోలేక పోయారు. భారీఎత్తున వరద నీరు చుట్టుముట్టేయడంతో దుకాణాల్లో నీరు చేరింది. నష్టాన్ని పరిశీలించి తమకు సాయం చేయాలని వారంతా కోరుతున్నారు. ఒంగోలు నగరం మొంథా దెబ్బకు జలవిలయాన్ని సృష్టించంది. నగరం మొత్తం నీట మునిగింది. దీంతో చిన్నాచితక వ్యాపారాలు చేసేవారి సామాగ్రి నీట మునిగిపోవడం లేదా కొట్టుకుపోవడం జరిగింది. బలరాం కాలనీకి వెళ్లే దారిలో వంతెన వద్ద సమోసాలు హోల్‌సేల్‌గా విక్రయించే దుకాణంలో పిండి బస్తాలు తడిచిముద్దయి పనికి రాకుండాపోయాయి. ఇదే ప్రాంతంలో పాత సామగ్రి కొనుగోలు దుకాణంలోని మొత్తం సరకు కొట్టుకుపోయినట్లు వ్యాపారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు వర్షం కురిసినా మోకాలి లోతున నీళ్లు వస్తుంటాయని, ఆమేర జాగ్రత్త పడతామని ఈసారి ఊహించని విధంగా వరద ముంచేసిందని ఓ కిరాణా వ్యాపారి వాపోయారు. ఇటీవల కాలంలో ఇంత వరద తామెప్పుడూ చూడలేదని పలువురు కన్నీటిపర్యంతమయ్యారు.

# తెలంగాణ రైతులపై మొంథా దెబ్బ

**కొట్టుకు పోయిన కల్లాల్లో ఆరబోసిన ధాన్యం**

**కోయని వరి చేలన్నీ నీట మునిగన దృశ్యం**

**గోడదెబ్బ..చెంపదెబ్బలా రైతుల పరిస్థితి**

**వరంగల్/కరీంనగర్,అక్టోబర్31(జై భీమ్ న్యూస్):**

మొంథా తుఫాన్ ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. పలుచోట్ల ఆరబోసిన ధాన్యం కొట్టుకుపోయింది. అలాగే పలుచోట్ల పంటలు నీట మునిగాయి. గోడదెబ్బ చెంపదెబ్బలా రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. ప్రభుత్వానికి అందిన వ్యవసాయ శాఖ ప్రాథమిక నివేదిక ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఐదు లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి.పంజా విసిరిన మొంథా తుఫాన్ దాటికి తల్లడిల్లుతున్న అన్నదాతలను, నిరాశ్రయులను ప్రభుత్వం ఆదుకో వాలని మండల ప్రజలు అర్థిస్తున్నారు. మూడు, నాలుగు నెలలు కష్టపడి పెంచి పెద్ద చేసిన పొలాలు చేతికందే దశలో ఒక్క వర్షం అతలాకుతలం చేసింది. రెండు మూడు రోజుల్లో వరి కోయడానికి సిద్ధంగా ఉన్న రైతులను తుఫాను నిండా ముంచింది. కురిసిన భారీ వర్షంతో పొలాలు కింద పడిపోయి మడికట్లలో నీళ్లు నిలిచిపోయి గొలుసు మొత్తం వాలిపోయింది. ఎక్కడో చోట తప్ప దాదాపు అన్ని పొలాలు నేలవాలాయి. వరి కోయని రైతుల పరిస్థితి ఒకలా ఉంటే కోసిన రైతుల కన్నీటి వ్యధ మరో తీరు ఉన్నది. అమ్ముకునేందుకు కళ్ళాల్లో పోసి ఆరబోసిన తరుణంలో వర్షం రావడంతో తడిసి ముద్దయిపోయాయి. వర్షం వస్తుందన్న సమాచారంతో రాశులుగా పోసినప్పటికీ భారీ వర్షానికి తడిసి పోయాయి. మరోవైపు కల్లాల నుంచి నీళ్లు బయటకు పోలేని పరిస్థితుల్లో పూర్తిగా నీటిమట్ట మయ్యాయి. భారీ వర్షాలకు కుంటలు, వాగులు పొంగిపొర్లడంతో పలు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. కల్వర్టులు ఉప్పొంగడంతో ఎక్కడి వారు అక్కడే నిలిచి పోయారు. అత్యధికంగా వరంగల్ జిల్లాలో పంట నష్టం చోటు చేసుకోగా, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లోనూ రైతులు భారీగా నష్టపోయారు. తుఫాను కారణంగా ప్రధానంగా వరి, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. 2.80 లక్షల ఎకరాల్లో వరి పంట, 1.50 లక్షల ఎకరాల్లో పత్తి, 4 వేల ఎకరాల్లో మొక్కజొన్న, 3 వేల ఎకరాల్లో మిరప, వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారంపై సమగ్ర నివేదిక సిద్ధం చేసేందుకు సూచనలు జారీ చేసినట్లు సమాచారం. మరోవైపు.. మొంథా తుఫాను ఎఫెక్ట్ తో ఆర్ అండ్‌బీ రోడ్లు 334 లోకేషన్స్‌లో 230 కి.మీ దెబ్బతిన్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. రోడ్లు భవనాలు శాఖ పూర్తి అప్రమత్తంగా ఉందని వెల్లడించారు. దెబ్బతిన్న, కోతకు గురైన రోడ్లు, బ్రిడ్జిలు,కాజ్‌వేల తాత్కాలిక పునరుద్ధరణకు సుమారు రూ. 7కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు రూ. 225 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అధికారులు అంచనాలు రూపొందించినట్లు స్పష్టం చేశారు. తుఫాన్ వల్ల అకాల వర్షాలతో ఉమ్మడి నల్గొండ వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయా రన్నారు. వరి, పత్తి పంటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయని తెలిపారు. మొంథా తూఫాన్ హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం పై పంజా విసిరింది. రాష్ట్రం లోనే అత్యధికంగా బుధవారం 41.2 సెం.మీ. వర్షపాతం నమోదైంది. దీంతో భీమదేవరపల్లి మండలంలోని చెరువులు, వాగులు, వంకలు పొంగి పొర్లాయి. దాదాపు గ్రామాల్లోని అన్ని చెరువులు, కుంటలు నిండుకు న్నాయి. దశాబ్దాల క్రితం వరకు కూడా ముత్తారం చెరువు నిండ లేదని, ఇప్పుడే చెరువు నిండి మత్తడి పోస్తుందని గ్రామస్తులు చెబుతున్నారు.కొత్తపల్లిలో చెరువు తెగడంతో పోలీసులు, అధికారులు సహాయ సహకారాలు అందించారు. కాగా కొత్తకొండ చెరువు పెద్ద ఎత్తున మత్తడి పోయడంతో, చెరువు కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని అధికారులు పర్యవేక్షిస్తున్నారు. చేతికొచ్చిన మరి పంట నీట మునిగిందని, కోసిన వరి ధాన్యం తడిసి ముద్దయిందని చాలా చోట్ల రైతులు కన్నీరు పెట్టుకున్నారు. మండలంలో సుమారు 6030 ఎకరాలు వరి పంట దెబ్బతిందని, 3290 మంది రైతులు రోడ్డున పడ్డారని వ్యవసాయ అధికారుల అంచనా. కొత్తకొండ గట్లనర్సింగాపూర్, కొత్తకొండ మల్లారం గ్రామాల్లో ప్రధాన రహదారులు తెగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. యాభై ఏండ్ల తరువాత ఇంత స్థాయిలో వర్షం పడిందని స్థానికులు చెబుతున్నారు. బొల్లోనిపల్లి గ్రామం జలదిగ్బంధంలో ఉంది. దాదాపు 25 కుటుంబాల్లో ఇళ్లలోకి నీరు పెద్ద ఎత్తున చేరుకోవడంతో ప్రమాదం ఏర్పడింది. దీంతో పోలీసులు, రెవెన్యూ అధికారులు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలలో పునరావాసం కల్పించారు. తుఫాన్ దాటికి మండలంలో రెండు ట్రాన్స్‌పార్మర్స్, 26 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నట్లు విద్యుత్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. కొప్పూరులో ఒక ఆవు, రెండు దూడలు, మల్లారం గ్రామంలో రెండు ఆవులు మృతి చెందాయి. మండలంలోని 94 చెరువులు, కుంటలు ప్రమాదంలో ఉన్నట్లు రెవెన్యూ అధికారులు భావిస్తున్నారు. తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీ శివారులో కుంట కింద ఏర్పాటు చేసిన వెంచర్ వల్ల రైతుల పంట పొలాలు నీట మునిగాయి. వెంచర్ ఏర్పాటు చేసిన తర్వాత కుంట మత్తడి వెళ్లేందుకు చిన్న మోరీ లాగా ఏర్పాటు చేశారు. అయితే బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షంతో వచ్చిన వరద వెళ్లేందుకు మార్గం లేకపోవడంతో సమీప పొలాలన్నీ మునిగిపోయాయి. దీంతో తీవ్ర స్థాయిలో నష్టం వాటిల్లినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తిమ్మాపూర్ నుంచి పోరండ్ల, వచ్చునూర్ నుంచి జోగుండ్ల, పోలంపల్లి నుంచి మొగిలిపాలెం వెళ్లే రోడ్లలో వచ్చే వరద కల్వర్టుల వద్ద భారీగా వస్తున్నడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో హై లెవెల్ వంతెనలు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఉమ్మడి నిజామాబాద్ రైతులపై దెబ్బ

**వరుస వర్షాలతో తల్లడిల్లిన అన్నదాత**

**తడిసిన ధాన్యం..కొట్టుకుపోయిన ధాన్యం**

**వెంటే ఆదుకోవాలంటున్న అన్నదాతలు**

**నిజామాబాద్,అక్టోబర్31(జై భీమ్ న్యూస్):**

ఉమ్మడి నిజామాబాద్ ప్రజలు, రైతులు మొంథా తుపాను ప్రభావంతో తీవ్రంగా నష్టపోయారు. వరుసగా ఇది రెండోసారి భారీ వర్షాలు కురవడంతో అన్నదాతలు కుదేలయ్యారు. ఉమ్మడి జిల్లాలో కురిసిన భారీ వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట తడిసి పోవడం ఒక ఎత్తయితే, కోయకుండా పొలాల్లో ఉన్న వరి, పత్తి, మొక్కజొన్న మొత్తం నీటిపాల య్యింది. దీంతో వీరు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాలు, కల్లాలు, రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం కొట్టుకుపోగా పలుచోట్ల తడిసి ముద్దయ్యింది. కొన్నిచోట్ల ఆరబెట్టి కొనుగోలుకు సిద్ధం చేసిన ధాన్యం భారీ వర్షాలకు పూర్తిగా తడిసి మొలకలు వస్తున్నాయి. వరదలో వడ్లు కొట్టుకుపోయాయి. కొందరు రైతులు చేసేదేమిలేక ఆరబెట్టిన ధాన్యాన్ని ప్రభుత్వం కొంటుందేమో అన్న ఆరాటంతో కంట తడిపెడుతున్నారు.

డిచ్‌పల్లి, బోధన్, ధర్పల్లి, లింగంపేట, నాగిరెడ్డిపేట తదితర మండలాల్లో కురిసిన వర్షానికి రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయ్యింది. వడ్ల కుప్పల్లోకి వర్షపు నీరు వచ్చి చేరింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట విక్రయించడానికి కేంద్రానికి తీసుకువచ్చి ఆరబెడితే వర్షం కారణంగా పూర్తిగా తడిసిపోయిందని రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కోతకు వచ్చిన ధాన్యం రాలిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షంలో తడవకుండా ఉండడానికి నానా తంటాలు పడ్డారు. తడిసిన ధాన్యానికి రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో సరైన సదుపాయాలు లేక పోవడంతోనే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు రైతులు తెలిపారు. ధాన్యం తడవకుండా అధికారులు వెంటనే టార్పాలిన్లు అందించివుంటే నష్టం ఇంతగా ఉండేది కాదన్నారు. ధాన్యం రంగు మారడంతో పాటు మొలకలు వచ్చే అవకాశం ఉన్నదని, అధికారులు స్పందించి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో తూకం ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లపై ఆరబెట్టుకున్న ధాన్యం తడిసిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తడిసిన ధాన్యాన్ని మళ్లీ ఆరబెట్టుకుందామంటే మళ్లీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ ప్రకటించింది. చేతికి వచ్చిన పంట వర్షార్పణం కావడంతో తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. అకాల వర్షాలకు ధాన్యం తడుస్తున్నా సొసైటీ సిబ్బంది టార్పాలిన్లు ఇవ్వడంలేదని ఆగ్రహించిన అన్నదాతలు ఆందోళన చేపట్టారు. కోటగిరి మండల కేంద్రంలో సహకార సంఘం గోదాం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం కోటగిరి–పొతంగల్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. సొసైటీ సిబ్బంది తీరుపై నిరసన వ్యక్తంచేశారు. సహకార సంఘం సిబ్బంది చిన్న రైతులను పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఇప్పటికే ధాన్యం విక్రయించుకున్న పెద్ద రైతులకు అవసరం లేకున్నా టార్పాలిన్లు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. చిన్న రైతులకు చెందిన ధాన్యం వర్షాలకు తడిసి, మొలకలు వస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారని వాపోయారు. మొత్తంగా ఉమ్మడి జిల్లాలో ఎడాపెడా కురుస్తోన్న వానలతో రైతు పరిస్థితి ఆందోళనకరంగా మారింది. వానాకాలం సీజన్ ముగిసినప్పటికీ వానలు వీడక పోవడంతో రైతులు తలలు పట్టుకుంటున్నారు. చేతికి వచ్చిన పంటను కోయలేక అనుకూల వాతావరణం కోసం ఎదురు

చూస్తున్నారు. వరి కోసిన రైతులంతా తేమ శాతం తగ్గించుకునేందుకు రోడ్లపై పాట్లు పడుతున్నారు. పీఏసీఎస్, ఐకేపీ కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్తే సిబ్బంది నిర్వాకంతో ధాన్యం వర్షానికి తడిసి పోతోంది. టార్ఫలిన్ కవర్లు సరిపడా అందుబాటులో పెట్టకపోవడంతో సమస్య ఎదురవుతోందని వాపోతున్నారు. గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలంటూ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. కోసిన ధాన్యాన్ని ఆరబెట్టు కునేందుకు కల్లాలు లేకపోవడంతో చాలా మంది రోడ్లపై కుప్పలు పోస్తున్నారు. ఆకస్మికంగా కురిసే వానలతో ధాన్యం తడిసి పనికి రాకుండా పోతోంది. తేమ శాతం పేరుతో కేంద్రాల్లో కొనుగోళ్లకు ససేమిరా అంటుండడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. కొనుగోళ్లు జరిగినప్పటికీ ట్యాబ్ ఎంట్రీ సరిగా లేకపోవడంతో నిజామాబాద్ జిల్లాలో రూ.170కోట్లు చెల్లింపులు జరగాల్సి ఉన్నది. కామారెడ్డి జిల్లాలో రూ.30కోట్లు మేర పెండింగ్ ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు రూ.275కోటు విలువ చేసే 1.15లక్షల మెట్రిక్ టన్నులు మేర ధాన్యాన్ని సేకరించారు. ఇందులో 6552 మెట్రిక్ టన్నులు దొడ్డు రకం, 1.08లక్షలు సన్న రకం ధాన్యం ఉంది. 704 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేయగా ఇప్పటి వరకు 657 కేంద్రాలు ప్రారంభమయ్యాయి. 354 సెంటర్లకు ధాన్యం రాక మొదలవ్వగా కొనుగోలు షురూ అయ్యా యి. 3218 మంది రైతులకు రూ.100కోట్లు చెల్లింపులు పూర్తయ్యాయి. మిగిలిన ధాన్యానికి చెల్లింపులు జరగాలంటే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలి. పీఏసీఎస్, ఐకేపీ సెంటర్లలో సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా నమోదు ప్రక్రియ సత్వరం జరగడం లేదు. ఫలితంగా రైతుకు కనీస మద్ధతు ధర జమ కావడానికి జాప్యం జరుగుతోంది. కామారెడ్డి జిల్లాలో ఇప్పటి వరకు 2,500 మంది రైతుల నుంచి 20వేల మెట్రిక్ టన్నులు వరకు ధాన్యాన్ని సేకరించారు. ఇందులో 6వేల మెట్రిక్ టన్నులు దొడ్డు రకం, మిగిలినది సన్న రకం ధాన్యం ఉంది. 190 ఐకేపీ, 233 పీఏసీఎస్ కేంద్రాలను ప్రారంభించారు. ప్రస్తుతం 124 చోట్ల కొనుగోళ్ల సందడి నెలకొన్నట్లుగా అధికారులు చెబుతున్నారు. కామారెడ్డిలో రూ.40కోట్లు విలువ చేసే ధాన్యాన్ని కొనుగోలు చేయగా రూ.12కోట్లు మేర కనీస మద్ధతు ధరకు చెల్లింపులు పూర్తి చేశారు.

## వర్షాలతో అంటువ్యాధులు రాకుండా చర్యలు

**ప్రభుత్వ వైద్యశాలల్లో అందుబాటులో మందులు**

**నల్గొండ,అక్టోబర్31(జై భీమ్ న్యూస్):**

ఇటీవలి వర్షాల వల్ల అంటు వ్యాధులు ప్రబలకుండా జిల్లా వ్యాప్తంగా ఎపిడమిక్ సెల్, రెస్క్యూ టీంలను ఏర్పాటు చేశామని నల్గొండ జిల్లావైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ వెల్లడించారు. డివిజన్ల వారీగా జిల్లా కార్యాలయంలో టోల్‌ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేశారు. పీహెచ్‌సీల్లో వైద్యులకు సెలవులు రద్దు చేశామని, అత్యవసర సేవలు అందించేందుకు పాము, తేలుకాటుకు సంబంధించిన ఔషధాలు సిద్ధంగా ఉంచామన్నారు. డెంగీ, జ్వరాలు రాకుండా కాచిచల్లార్చిన నీటిని తాగాలి. వృద్ధులు, గర్భిణులు జాగ్రత్తలు పాటించాలన్నారు. మూడు జిల్లాసుపత్రుల్లో రోగులు చికిత్స కోసం వచ్చినా తగిన ఏర్పాట్లు చేసినట్లు వైద్యులు తెలిపారు. ఎక్కువగా జ్వరాలు, దగ్గు, జలుబు వంటి అంటువ్యాధులతో పాటు పదుల సంఖ్యలో రైతులు పాము, తేలుకాటుకు గురైనవారు ఉన్నట్లు పేర్కొన్నారు. అన్ని పీహెచ్‌సీల్లో సరిపడా అత్యవసర మందులు అందుబాటులో ఉంచారు. పల్లె, బస్తీ దవాఖానాల్లోని వైద్యులకు నవంబరు 3 వరకు అత్యవసర పరిస్థితుల్లో తప్ప సెలవులు రద్దు చేశారు. ఇకపోతే మొంథా తుపాను ప్రభావంతో ఉమ్మడి జిల్లాలో కొన్ని రహదారులు ఛిద్రమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా .. శిథిలమైన పాత భవనాలు, ఇళ్లు నేలమట్టమయ్యాయి. ప్రధానంగా సూర్యాపేట- వరంగల్ ప్రధాన రహదారిపై నెమ్మికల్ వద్ద రహదారి కోతకు గురికావడంతో రాకపోకలు నిలిచాయి. దీంతో అధికారులు చివ్వెంల–ఏపూరు మీదుగా ఖమ్మం రోడ్- వరంగల్‌కు భారీ, చిన్నతరహా వాహనాలను మళ్లించారు. చింతలపాలెం–దొండపాడు వద్ద 100 మీటర్ల వరకు రహదారిపై కోత పడటంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. యాదాద్రి జిల్లాలోని రుద్రవెల్లి- జూలూరు, బొల్లేపల్లి–సంగెం గ్రామాల మధ్య వరద ఉద్ధృతి తగ్గే వరకు రాకపోకలు నిలిపివేశారు. నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలంలోని 12 గ్రామాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. మూడు జిల్లాల్లో 30 ఇళ్లు పూర్తిగా, 53 ఇళ్లు పాక్షికంగా నేలకూలాయని కలెక్టరేట్‌లోని విపత్తు, స్పందనల శాఖలోని కంట్రోల్ రూమ్ పర్యవేక్షణ అధికారులు వెల్లడించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 39 ప్రాంతాల్లో 13.46 కి.మీ మేర రహదారులు దెబ్బతిన్నాయి. 25 చోట్ల రహదారులపై అంతరాయం ఏర్పడింది. మొత్తం రూ.70.46 లక్షల నిధులతో మరమ్మతులు చేసేందుకు రహదారులు, భవనాల శాఖ అధికారులు తాత్కాలిక అంచనాలు ప్రతిపాదించి.. శాశ్వత మరమ్మతులకు సుమారు రూ.20.8 కోట్లు అవసరమవుతాయని ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# పింగిళి కళాశాల ప్రిన్సిపాల్ ను ప్రశంసించిన రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ,కళాశాల విద్య కమీషనర్






**జై భీమ్ న్యూస్ (హన్మకొండ) :**

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) హనుమకొండ ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి ని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డా. యోగితారానా కళాశాల విద్యా కమీషనర్ శ్రీదేవసేన సన్మానించారు. హైదరాబాద్ లోని మర్రి చెన్నా రెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జరిగిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ ల ఈ నెల 29,30 తేదీలలో జరిగిన రెండురోజుల రాష్ట్ర స్థాయి ప్రిన్సిపాల్స్ సమావేశ కార్యక్రమంలో నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను, పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ పీజీ కళాశాలకు న్యాక్ ఏ, గ్రేడ్ సాధించడంలో కృషి చేసినందుకు,అట్లాగే రాష్ట్ర స్థాయి జిజ్ఞాస పోటీలలో జూవాలజీ,కెమిస్ట్రీ, హిస్టరీ విభాగాలలో పింగళి కళాశాలకు మూడు ప్రథమ బహుమతులు సాధించిన సందర్భంగా ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి చంద్రమౌళిని అభినందించిన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డా.యోగితారానా, కళాశాల విద్యా కమీషనర్ శ్రీదేవసేన సన్మానించడం జరిగింది.

# చెరువు భూమిని వేలం వెయ్యకూడదు





**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

ముఖ్యమంత్రి కి బహిరంగ లేఖ ముఖ్యమంత్రి ఆకస్మిక పర్యటనలు భాగంగా వరంగల్ నగరంలోని హనుమకొండ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూమిని ఒక వెయ్యి 66 సర్వే నంబర్ లో గల బాలసముద్రం చెరువును క్రీడా శాఖకు కేటాయించకుండా బహిరంగంగా వేలం వేసి సొమ్ము చేసుకోవడానికి జిల్లా యంత్రాంగం ప్రయత్నిస్తుంది రాష్ట్ర ముఖ్యమంత్రి కలగజేసుకొని స్వర్గీయ దాస్యం వినయ్ భాస్కర్ క్రీడా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాంతాన్ని క్రీడా హబ్బుగా చేస్తానని మాట ఇచ్చినాడు ప్రాంతంలోని భూములను అమ్మి ఈ ప్రాంత క్రీడాకారులకు ద్రోహం చేసినట్టేనని హాస్టల్ కూడా శాంక్షన్ అయి కూడా విద్యార్థులకు సౌకర్యాలు లేక మెట్ల కింద ఏర్పాటు చేశారు. శాశ్వత ప్రాతిపదికన కావాలంటే ఈ భూములను నిలిపివేయాలి ప్రణయ్ భాస్కర్ ఆశయాలను కాపాడడం రేవంత్ రెడ్డి బాధ్యత అని చీకటి రాజు బహిరంగగా లేక విడుదల చేస్తున్నాం హైదరాబాద్ మహానగరంలో బతుకమ్మ కుంటలు అక్రమణాలను తొలగించి బతుకమ్మ కుంటను కాపాడినందుకు ధన్యవాదాలు హైదరాబాద్ తరహాలో వరంగల్ నగరంలో కూడా హైడ్రా రావాలని ఈ పర్యటనలోనే నిజాయితీగల అధికారి నియమించాలని,తెలుగుదేశం పార్టీ వరంగల్ పార్లమెంట్ అడ హక్కమిటీ సభ్యులు చీకటి రాజు ముఖ్యమంత్రి బహిరంగంగా కోరారు.

## ఆర్ట్స్ కళాశాల వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన మంత్రి సురేఖ, డిప్యూటీ స్పీకర్, ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**





హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు హెలికాప్టర్ లో చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం. నరేందర్ రెడ్డి లకు రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ఫైనాన్స్ కమిషనర్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు తదితరులు ఘన స్వాగతం పలికారు.ఆర్ట్స్ కళాశాల మైదానానికి చేరుకున్న ముఖ్యమంత్రి మంత్రులకు స్వాగతం పలికిన వారిలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు. హెలికాప్టర్ ద్వారా వరంగల్, హన్మకొండ జిల్లాల్లోని పలు ప్రాంతాలను ఏరియల్ సర్వే చేశారు. ఆర్ట్స్ కళాశాల మైదానం నుంచి ప్రత్యేక వాహనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంపీ ఎమ్మెల్యేలు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు వెళ్ళారు.

# నేషనల్ క్విజ్ కాంపిటీషన్‌లో ప్రతిభ చాటిన తెలంగాణ విద్యార్థులు



**హన్మకొండ, అక్టోబర్ 31 (జై భీమ్ న్యూస్)**

హెచ్ఐవి/ఎయిడ్స్, టీబీ, మలేరియా, హెచ్.బి. ఎస్.ఎ.జి, హెచ్.సి.వి, మరియు ఇతర ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో నేడు నాగాలాండ్ రాష్ట్రం, దిమాపూర్‌లోని ట్రెస్తో కాలేజీలో నాకో (నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్) ఆధ్వర్యంలో నాలుగు రాష్ట్రాల విద్యార్థులతో కలిసి జాతీయ స్థాయి క్విజ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ పోటీలో హనుమకొండ జిల్లా గవర్నమెంట్ హై స్కూల్, కడిపికొండ విద్యార్థిని మాటేటి దీక్ష అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానం సాధించింది. ఆమెకు నాకో అడిషనల్ సెక్రటరీ అండ్ డైరెక్టర్ జనరల్ హకెలి జెమోమి, ఐఏఎస్ చేతుల మీదుగా రూ.1,00,000 నగదు బహుమతి, ట్రోఫీ అందజేయబడింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య విద్యార్థినిని అభినందించారు. అలాగే, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ టి. మదన్మోహన్ రావు మాట్లాడుతూ ౹జిల్లా స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదిగి మన హనుమకొండ విద్యార్థిని ప్రథమ స్థానాన్ని సాధించడం జిల్లా గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ స్వప్న మాధురి పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళీ అమ్మవారిని దర్శించిన ఎంపీ పోరిక బలరాం నాయక్, దర్శకుడు సందీప్ రెడ్డి వంగ



**వరంగల్, అక్టోబర్ 31 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ మహానగరంలోని చారిత్రక శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని శుక్రవారం ఉదయం పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రముఖ తెలుగు సినీ దర్శకుడు వంగ సందీప్ రెడ్డి కూడా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ ధర్మకర్తలు తొనువునూరి వీరన్న, మయూరి రామేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. పూజా అనంతరం దేవస్థాన అధికారులు సందీప్ రెడ్డికి శ్రీ భద్రకాళీ శేషు మహదాశీర్వచనం నిర్వహించి, అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రములు మరియు ప్రసాదములు బహూకరించారు. సాయంత్రం జరిగిన కార్తీక దీపోత్సవంలో భక్తులు ఉత్సాహంగా దీపారాధన నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆకట్టుకునే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి. దేవస్థానానికి విచ్చేసిన ముత్తైదువులకు వాయినాలు అందజేయడం జరిగింది.

# వెస్ట్ జోన్ పరిధిలో "రన్ ఫర్ యూనిటీ





**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా వెస్ట్ జోన్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పాలకుర్తి, కొడకండ్ల, చిల్పూర్, లింగాల ఘన్పూర్ పోలీస్ స్టేషన్లో పరిధిలో "రన్ ఫర్ యూనిటీ" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు సిబ్బందితోపాటు, స్థానిక అధికారులు, వ్యాపారస్తులు యువకులు, విద్యార్థులు ఉత్సాహంగా ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# తెలంగాణ బీసీ,జేఏసీ కన్వనర్‌గా గటిక విజయ్ కుమార్



**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

తెలంగాణ బీసీ,జేఏసీ కన్వీనర్‌గా డాక్టర్ గటిక విజయ్ కుమార్ ను నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర బీసీ,జేఏసీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య హైదరాబాద్ లో గురువారం నియామక పత్రం అందించారు. వరంగల్ జిల్లా నెక్కొండ కు చెందిన విజయ్ కుమార్ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షులుగా ఉన్నారు. సీనియర్ జర్నలిస్టు అయిన విజయకుమార్ పలు సామాజిక ఉద్యమాల్లో చురుకైన పాత్ర నిర్వహిస్తున్నారు. హైదరాబాదులోని అశోక హోటల్ లో తెలంగాణ బీసీ, జేఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయడం పై చర్చ జరిగింది. స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు సాధించడంతోపాటు చట్టసభల్లో కూడా బీసీ రిజర్వేషన్లు సాధించి రాజ్యాధికారంలో వాటా దక్కించుకోవడమే లక్ష్యంగా ముందుకు పోవాలని ఈ సమావేశంలో నిర్ణయించారు త్వరలోనే బీసీ,జేఏసీ చైర్మన్ కృష్ణయ్య గారి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ రథయాత్ర నిర్వహించాలని నిర్ణయించారు. ఎందుకోసం జిల్లా నియోజకవర్గాల వారీగా కోఆర్డినేటర్ అని కూడా నియమించాలని సమావేశంలో నిర్ణయించారు.

## వరద సహాయక చర్యల్లో పాల్గొన్న యువజన కాంగ్రెస్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు కే.ఆర్ దిలీప్ రాజ్

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**





గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్ పరిధిలోని అమ్మవారిపేట, జక్కులొద్దీ, బెస్తం చెరువు, తదితర ప్రాంతాల్లోని ముంపు ప్రాంతాలను సందర్శించి సహాయ చర్యల్లో పాల్గొన్న వరంగల్ అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ తెగిన రోడ్లను వెంటనే పునర్నిర్మించాలని నీటిలో మునిగిన ఇండ్లలోని వారిని పునరావాస కేంద్రాలకు తరలించి నీటిని మళ్ళించే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు ఈ సందర్భంగా కేఆర్ దిలీప్ స్థానికులకు కావలసిన బియ్యం నిత్యావసర సరుకులు తన టీమ్ ద్వారా అందజేసారు ఈ కార్యక్రమంలో కేఆర్ దిలీప్ రాజ్ తో పాటు కాంగ్రెస్ జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు సింగారపు అచ్యుత్ ,పత్రీ భాను ప్రసాద్, కాయిత రాజు,పసునూరి సునీల్,తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్‌లో వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలిన

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడి





**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

గీసుగొండ,సంగెం మండలాల పరిధిలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నీట మునిగిన ప్రాంతాలను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లోని వివిధ ప్రాంతాలను సందర్శించి, నీటి నిల్వల పరిస్థితిని సమీక్షించారు.అకాల వర్షాలకు కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో కోతకు గురైన రోడ్లను పరిశీలించారు. టెక్స్టైల్ పార్క్ రోడ్లపై రైతులు ఆరబోసిన మొక్కజొన్న పంట తడిసిన రైతులను ఎమ్మెల్యే గారు పరామర్శించారు. అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతుల వివరాలను అధికారులు నమోదు చేయాలని, పంట నష్టాన్ని అంచనా వేయాలన్నారు. పంట నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు.

## ఇందిరా గాంధీ, సర్దార్ వల్లభాయ్ చిత్ర పటాలకు నివాళిలు అర్పించిన ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షురాలు

వారి సేవలను గుర్తు చేసుకుంటూ, నివాళీలు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు





**జై భీమ్ న్యూస్ (హనుమకొండ)**

భారత దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి, భారత దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి లను పురస్కరించుకొని హనంకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.మహిళా శక్తికి మార్గదర్శిగా నిలిచినా మహోన్నత నాయకురాలు ఇందిరా గాంధీ.పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో చట్టాలను తెచ్చి వారికీ బాటలు వేసిన, ఇందిరా గాంధీ 41వ వర్ధంతి సందర్బంగా ఈ రోజు దేశ వ్యాప్తంగా వారి సేవలను, ఆ కుటుంబ చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటున్నారు.నాడు కాంగ్రెస్ పార్టీ ఇందిరా గాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందు వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.గతంలో ఇందిరమ్మ ఇళ్లతో పేద నిరుపేద కుటుంబాలకు గృహకల్పన కల్పించామని అన్నారు.గతంలో ఇందిరమ్మ పేరుమీద ఏ పథకం ప్రారంభించిన కూడా పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే విజయవంతం జరిగిందని అన్నారు.చరిత్రలో సూర్యచంద్రులు ఉన్నంతవరకు ఇందిరాగాంధీ , వారి కుటుంబం చేసిన సేవలు అభివృద్ధి చిరస్థాయిగా నిలుస్థాయని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాల వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం

**హన్మకొండ, అక్టోబర్ 31 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. హెలికాప్టర్ ద్వారా కళాశాల మైదానానికి చేరుకున్న ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా విచ్చేశారు. వారికి రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తదితర ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తదితర అధికారులు ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. తదనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నగరంలోని పలు ప్రాంతాలను హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే చేశారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల మైదానం నుండి ప్రత్యేక వాహనంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలనకు బయలుదేరారు.



## వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

కమిషనర్ డా. సంగీత సత్యనారాయణ



**హన్మకొండ, అక్టోబర్ 31 (జై భీమ్ న్యూస్)**

వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సూచించారు. హనుమకొండ జిల్లా పట్టణ పరిధిలోని ఉప్పు ప్రాంతాలను కమిషనర్ పరిశీలించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య తో కలిసి ఆమె వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏర్పడిన పరిస్థితిని తెలుసుకుని, ఆరోగ్య శాఖ చేపడుతున్న చర్యలను సమీక్షించారు. సమ్మయ్య నగర్‌లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించిన కమిషనర్, మందుల లభ్యతను పరిశీలించారు. అలాగే లస్కర్ సింగారం పరిధిలో ఆరోగ్య పరిస్థితులపై కూడా వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ %-% ప్రతి ఇంటిని సర్వే చేస్తూ, ప్రజలకు శుభ్రమైన నీటిని వేడి చేసి సేవించే అలవాటు కల్పించాలి. వేడి ఆహార పదార్థాలను మాత్రమే తీసుకునేలా అవగాహన కల్పించాలి, అని సూచించారు. వైద్యశిబిరాలు సమర్ధవంతంగా నిర్వహించడంతో పాటు ప్రజల్లో ఆరోగ్యహిత చైతన్యం పెంపొందించేందుకు ప్రతి అధికారి కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ మంజుల, డాక్టర్ హైదర్, సిడిపిఓ విశ్వజ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కమిషనర్ గౌరవ ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

## భూదాన్ భూముల వ్యవహారం

ఐఏఎస్, ఐపీఎస్‌లకు హైకోర్టులో ఊరట

**హైదరాబాద్,అక్టోబర్31(జై భీమ్ న్యూస్):**

భూదాన్ భూముల వ్యవహారంలో ఐఏఎస్, ఐపీఎస్‌లకు హైకోర్టులో ఊరట లభించింది. అక్టోబర్ 17వ తేదీన సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ శుక్రవారం సస్పెండ్ చేసింది. నాగారం సర్వే నంబర్ 194, 195ల్లోని బ్యూరోక్రాట్స్ భూములను నిషేధిత జాబితాలో ఉంచాలంటూ గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చింది. ఈ తీర్పుపై డివిజన్ బెంచ్‌లో బ్యూరోక్రాట్స్ అపీల్ చేశారు. ఈ నేపథ్యంలో ఆధారాలను పరిశీలించిన తర్వాత డివిజన్ బెంచ్ తీర్పు వెల్లడించింది. అవి భూదాన్ భూములు కానప్పుడు నిషేధిత జాబితాలో ఎందుకు ఉండాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. అయితే ఐఏఎస్, ఐపీఎస్‌లకు సర్వే నంబర్ 194,195 భూమి పట్టా భూములేనని జిల్లా కలెక్టర్ రిపోర్ట్ ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం గ్రామంలోని సర్వే నంబర్లు 181,182, 194, 195లలో గల భూదాన్ భూములను ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఇతరులు అక్రమంగా పొందారంటూ ఆరోపణలు ఉన్నాయి. ఈ అక్రమాలపై విచారణ జరపాలంటూ బిర్ల మల్లేశ్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఈ వ్యవహారం గత కొద్ది కాలంగా హైకోర్టులో విచారణ జరుగుతోంది.

## సీఎం రేవంత్ పర్యటన ముందు కేయూ బిఆర్ఎస్వి ఇంచార్జి జెట్టి రాజేందర్ అరెస్ట్

విద్యార్థి ఉద్యమాలపై ప్రభుత్వం భయంతోనే ఈ చర్యలు



**హన్మకొండ, అక్టోబర్ 31 (జై భీమ్ న్యూస్)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన సందర్భంగా ప్రభుత్వం భద్రతా కారణాల పేరుతో ప్రతిపక్ష నేతలు, విద్యార్థి నాయకులపై అణచివేత చర్యలు ప్రారంభించింది. ఈ క్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం బిఆర్ఎస్వి ఇంచార్జి జెట్టి రాజేందర్ను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. బైరాన్‌పల్లి గ్రామంలోని ఆయన నివాసానికి పెద్ద ఎత్తున పోలీసులు చేరుకుని, ఎటువంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండానే అరెస్టు చేసినట్లు సమాచారం. ఈ ఘటనతో బిఆర్ఎస్వి కార్యకర్తల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ సందర్బంగా జెట్టి రాజేందర్ అరెస్టు అనంతరం మాట్లాడుతూ ౹ జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుండి పాలన చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అమావాస్యకు %-% పున్నమికి మాత్రమే ప్రజల మధ్యకు వస్తున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా, తమ స్వీయ ప్రచారం కోసం పర్యటనలు చేస్తూ, అదే సమయంలో విద్యార్థి నాయకులను, కార్యకర్తలను అరెస్ట్ చేయించడం ప్రభుత్వ పతనానికి సంకేతం" అని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఈ దద్దమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల కాలంలోనే నన్ను 18 సార్లు అక్రమంగా అరెస్ట్ చేసింది. ఇది ప్రజాస్వామ్య హక్కులపై స్పష్టమైన దాడి. ప్రభుత్వం ఎంత భయంతో, ఎంత అభద్రతా భావంతో ఉందో ఈ అరెస్టుల ద్వారానే స్పష్టమవుతోంది అని అన్నారు. విద్యార్థులు, యువత తమ హక్కుల కోసం పోరాడితే భయపడే ప్రభుత్వం ఇది. ప్రజల సమస్యలు చెప్పే నాయకులను జైలులో పెట్టడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని నొక్కి వేయాలని చూస్తున్నారు. కానీ ఈ అణచివేతలతో మేము వెనక్కి తగ్గం. ఉద్యమ పథంలో ముందుకు సాగుతాం" అని స్పష్టం చేశారు. బిఆర్ఎస్వి జిల్లా నాయకులు ఈ అరెస్టును తీవ్రంగా ఖండించారు. సీఎం పర్యటన నేపథ్యంలో విద్యార్థి నాయకులపై అణచివేత, బెదిరింపులు అనాగరిక చర్యలు. ప్రభుత్వం తక్షణం జెట్టి రాజేందర్‌ను విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ పోలీస్ కమిషనర్



**వరంగల్, అక్టోబర్ 31(జై భీమ్ న్యూస్)**

ఇటీవలి రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాల ప్రభావంతో వరంగల్, హనుమకొండ నగరాల్లో పలు కాలనీలు ముంపుకు గురయ్యాయి. ప్రజల ఇళ్లలోకి వర్షపు నీరు చేరి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి స్వయంగా పరిస్థితులను సమీక్షించేందుకు శుక్రవారం వరంగల్ పర్యటన చేపట్టారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో హన్మకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఈ మధ్యాహ్నం చేరుకున్నారు. ఆ సందర్భంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ (ఐపీఎస్) ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి పర్యటన సజావుగా సాగేందుకు పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు చేసినట్లు కమిషనర్ వివరించారు. హెలిప్యాడ్ వద్ద స్వాగత కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొంగులేటి సురేఖ, ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, మున్సిపల్ అధికారులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. తరువాత ముఖ్యమంత్రి నగరంలోని గోపాల్పూర్ చెరువు కోత కారణంగా మునిగిన కాలనీలు, సమయ్ నగర్, లస్కర్ సింగారం తదితర ప్రాంతాలను పరిశీలించారు. ముంపు ప్రాంతాల్లోని ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడూ ఫీల్డ్‌లో ఉండి ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనలో భద్రతా ఏర్పాట్లు ఎటువంటి అంతరాయం లేకుండా సమర్థంగా నిర్వహించినందుకు ఆయన పోలీస్ బలగాలను అభినందించారు.

# నవంబర్ 15 నాడు స్పెషల్ లోక్ ఆధాలత్

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, తేదీ:15.11.2025 శనివారం రోజున స్పెషల్ లోక్ అదాలత్ ను హనుమకొండ జిల్లా కోర్టులో, పర్కాల కోర్టులో నిర్వహిస్తునట్లు తెలిపారు. ఈ స్పెషల్ లోక్ అదాలత్‌లో రాజీపడదగు క్రిమినల్, అదర్ సివిల్ కేసులు, మోటార్ వెహికిల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ, కుటుంబ తగాదా కేసులు, ఎన్.ఐ.యాక్ట్, బ్యాంకు రికవరీ కేసులు, ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కావున ఈ స్పెషల్ లోక్ అదాలత్ నందు కక్షిదారులు హాజరు అయ్యి, తమ తమ కేసులను పరిష్కరించుకునేలా సిద్దం కావాలని కోరుచున్నాము. స్పెషల్ లోక్ అదాలత్ లో రాజీపడదగు కక్షిదారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో కోర్టులకు నేరుగా హాజరు కావాలని తెలియజేశారు. ఈ స్పెషల్ లోక్ అదాలత్ ను విజయవంతం చేయడానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సహకరించి, కక్షిదారులకు లోక్ అదాలత్ వలన కలిగే మేలును మీ వంతుగా తెలుపాలి అని ఈ సందర్భంగా కోరారు. స్పెషల్ లోక్ అదాలత్ పట్ల ఎటువంటి సలహాలకైననూ, సందేహాలకైననూ, ఏదేని న్యాయసహాయంకు అయిననూ న్యాయసేవాధికార సంస్థ ను ఆశ్రయించి, ఉచిత న్యాయ సలహాలు, సూచనలు పొందవలసిందిగా తెలియజేశారు.

# నాన్‌వెజ్ వల్ల ఇన్ని సమస్యలు వస్తాయా?

ప్రతి రోజూ నాన్ వెజ్ తింటే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. ప్రతి రోజూ నాన్ వెజ్ ఐటెమ్స్ తినే వారిలో ఖచ్చితంగా కొన్ని వ్యాధులు వస్తాయట. ఆహార అలవాట్లు.. శరీర ఆరోగ్యం మీదనే కాకుండా.. మానసిక ఆరోగ్యం మీద కూడా ప్రభావం చూపిస్తుంటాయి. రోజూ ఫాస్ట్ ఫుడ్స్, లేదా మాంసం తినే వారిలో సాధారణంగా డయాబెటీస్, బీపీ, క్యాన్సర్, ఊబకాయం, కొలెస్ట్రాల్ వంటి సమస్యలు వస్తాయి. అంతేకాదు మతి మరుపు కూడా వచ్చే అవకాశం ఉందట. ప్రతిరోజూ మాంసం తినే వారిలో వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. ఎలా అనుకుంటున్నారా? ఆస్ట్రేలియాలోని బాండ్ యూనివర్శిటీలో 438 మంది వ్యక్తులపై పరిశోధన చేశారు ఆరోగ్య నిపుణులు. ఆహారపు అలవాట్లు జ్ఞాపకశక్తిపై ఎలా పని చేస్తున్నాయో తెలుసుకున్నారు. ఈ అధ్యయనం 438 మంది కొనసాగితే అందులో 108 మందికి అల్జీమర్స్ వ్యాధి వచ్చినట్టు తేలిందట. దీని ప్రకారం ఎక్కువగా నాన్ వెజ్ తింటే వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వస్తుంది అంటున్నారు నిపుణులు. అంటే ఇంట్లో మనుషులను కూడా గుర్తించలేని పరిస్థితి కూడా వస్తుందట. ప్రతిరోజూ మాంసం తినేవారిలో అధిక బరువు, హై కొలెస్ట్రాల్, డయాబెటీస్, బీపీ, ఫ్యాటీ లివర్, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం మరింత ఎక్కువ ఉంటుందట. ఈ సమస్యలు మాత్రమే కాదు ప్రతి రోజూ నాన్ వెజ్ తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు కూడా వస్తాయట. రోజూ పండ్లు, కూరలు, గింజలు తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు అసలు కనిపించడం లేదని పరిశోధనలో తేలిందట. మాంసాహారాలు ఎక్కువగా తీసుకుంటే నరాల సమస్యలు వస్తాయి సో స్కిప్ చేయండి. ఎక్కువగా తినకుండా లిమిట్ గా తినడం వల్ల ఈ సమస్యల నుంచి బయటపడవచ్చు. అతి సర్వత్రా వర్జయేత్. సో మితంగా తిని ఆరోగ్యంగా ఉండండని సలహా ఇస్తున్నారు నిపుణునలు.

# పదవి విరమణ అనంతరం ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి



## అడిషనల్ డీసీపీ రవి

**వరంగల్, అక్టోబర్ 31 (జై భీమ్ న్యూస్)**

పదవి విరమణ అనంతరం ప్రతి పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని వరంగల్ అడిషనల్ డీసీపీ రవి సూచించారు. పోలీస్ శాఖలో సుదీర్ఘకాలంగా సేవలందించిన అధికారులను ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జరిగింది. పదవి విరమణ పొందిన పోలీస్ సిబ్బందిలో ఎస్ఐలు కే. సమ్మయ్య, కే. శివకుమార్, ఆర్ఎస్ఐ ఏ. సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుళ్లు కే. సంపత్ రెడ్డి, జి. వెంకటయ్య, పి. సదానందం ఉన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ రవి మాట్లాడుతూ %-% వృత్తి జీవితంలో పోలీస్ సిబ్బంది నిరంతరం ఒత్తిడితో పనిచేస్తుంటారు. పదవి విరమణ తరువాత ఆరోగ్యంపై దృష్టి పెట్టి, నియమిత వ్యాయామం చేయాలి. కుటుంబ సభ్యులతో సమయం గడుపుతూ సంతోషంగా జీవించాలి అని సూచించారు. పదవి విరమణ పొందిన ప్రతి పోలీస్ అధికారి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవాలి. కుటుంబ సభ్యులతో అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ఏసీపీ అంతయ్య, ఆర్ఐలు సతీష్, స్పర్శన్ రాజు తదితరులు పాల్గొన్నారు. పదవి విరమణ చేసిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు కూడా హాజరై, తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమం ముగింపులో రిటైర్ అవుతున్న అధికారులందరికీ పూలమాలలతో సత్కారం నిర్వహించి, సహచరులు అభినందనలు తెలిపారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన








## సమ్మయ్యనగర్, కాపువాడ, పోతన రోడ్డు ప్రాంతాల పరిశీలన

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మొంథా తుఫాన్ ప్రభావంతో తీవ్ర నష్టానికి గురైన ప్రాంతాలను ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, నాయిని రాజేందర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు పాల్గొన్నారు. మొదటగా ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో స్వాగతం పలికారు. అనంతరం వాహనంలో 53వ డివిజన్ సమ్మయ్యనగర్, 10వ డివిజన్ కాపువాడ, 11వ డివిజన్ పోతన రోడ్డు ప్రాంతాలను సందర్శించి, వరదల వల్ల దెబ్బతిన్న ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి నష్టపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.తరువాత సీఎం హనుమకొండ సమీకృత కార్యాలయంలో ఉన్నత స్థాయి అధికారులతో వరద ప్రభావంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు.ప్రాణ నష్టం, పంట నష్టం, పశు సంపద, ఇన్ఫ్రాస్ట్రక్చర్ నష్టంపై ప్రతి శాఖ నివేదికలు సమర్పించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాల వివరాలను కలెక్టర్లకు అందజేయాలని కోరారు. తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలోని 12 జిల్లాల్లో తీవ్ర నష్టం సంభవించిందని తెలిపారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని పేర్కొన్నారు.తాత్కాలిక పరిష్కారాలకే పరిమితం కాకుండా శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రూపొందించాలి అని ఆదేశించారు. సమన్వయం లోపిస్తే సమస్యలు పెరుగుతాయని హెచ్చరించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నాలాల కబ్జాలను తొలగించాల్సిందే%ొ% ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు" అని సీఎం స్పష్టం చేశారు.పది మందికోసం పదివేలమందికి నష్టం జరగకుండా అధికారులు కఠినంగా వ్యవహరించాలన్నారు. వరదలు తగ్గిన వెంటనే శానిటేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.వరదల్లో ప్రాణనష్టం జరిగిన చోట రూ. 5 లక్షల పరిహారం అందించనున్నట్లు తెలిపారు. పంటనష్టం, పశు నష్టం అయిన రైతులకు తగిన పరిహారం ఇవ్వాలని పేర్కొన్నారు. ఇసుక మట్టితో నష్టపోయిన రైతులకు అంచనాలు వేసి సహాయం అందించాలన్నారు. ఇళ్లు మునిగిన వారికి ప్రతి ఇంటికి రూ. 15 వేలు ఇవ్వాలని, నిరాశ్రయులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించే అంశాన్ని పరిశీలించమని అధికారులను ఆదేశించారు. మున్సిపల్, ఇరిగేషన్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.స్మార్ట్ సిటీలో చేయాల్సిన పనులపై ప్రత్యేక నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎక్కడా పనులు ఆపే ప్రసక్తి లేదు. ఫీల్డ్‌లో సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి పని చేయాలి," అని తెలిపారు. వాతావరణ మార్పులతో క్లౌడ్ బరస్ట్ ఘటనలు సాధారణమవుతున్న నేపథ్యంలో శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.కలెక్టర్లు స్వయంగా ఫీల్డ్ విజిట్స్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.ఈ పర్యటనలో ముఖ్యమంత్రి ప్రజల సమస్యలను నేరుగా విన్నారు, పలు సూచనలు, ఆదేశాలు అధికారులకు ఇచ్చారు.

# ఐక్యంగా ఉంటే దృఢంగా ఉంటాము







### పస్రా ఇన్స్పెక్టర్ పి దయాకర్

**పస్రా జై భీమ్ న్యూస్:-**

అనే సందేశాన్ని అందించడమే ఐక్యత దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అని పస్రా ఇన్స్పెక్టర్ పి.దయాకర్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదినోత్సవం సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివస్ అక్టోబర్ 31 సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పస్రా సర్కిల్ పరిధిలో పస్రా సెంటర్ నుండి గోవిందరావుపేట వరకు మూడు కిలోమీటర్ల రన్ ఫర్ యూనిటీ నిర్వహించడం జరిగింది. ఇందులో దాదాపు 300 మంది పాల్గొనడం జరిగింది.అని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వము అలాగే ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్ ఆదేశాల ప్రకారం ఐక్యత దినోత్సవం-ఏక్తా దివస్ (ఏక్తా దివస్ ) కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. స్వాతంత్ర్యం అనంతరం భారత దేశాన్ని సమగ్రంగా, బలంగా నిర్మించడంలో కీలక పాత్ర పోషించిన దేశ తొలి హెూంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అక్టోబర్ 31 ను భారత ప్రభుత్వం జాతీయ ఐక్యతా దినోత్సవం (నేషనల్ యూనిటీ డే) గా ప్రకటించి, 2014 అక్టోబర్ 24న అధికారికంగా గుర్తించింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ దయాకర్,అలాగే ఇతర పోలీస్ అధికారులు కలిసి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. భారతదేశ ఐక్యత, సమగ్రత, భద్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి అపూర్వమైనది. స్వాతంత్ర్యం అనంతరం దేశవ్యాప్తంగా ఉన్న 565 సంస్థానాలను ఒకే భారతావనిగా విలీనం చేయడం ద్వారా జాతీయ సమైక్యతకు శ్రీకారం చుట్టారు. ఇది ఆయన దూరదృష్టి, దేశప్రేమ, దృఢ సంకల్పానికి నిదర్శనం." అని అన్నారు. మన మందరం సర్దార్ వల్లభాయ్ పటేల్ సూచించిన ఐక్యతా సిద్ధాంతాలను ఆచరిస్తూ, భారతదేశ సమగ్రతను కాపాడే దిశగా కృషి చేయాలి." అని అన్నారు. ప్రతిజ్ఞ 1. భారతదేశం ఐక్యత, సమగ్రత భద్రతను కాపాడటానికి నన్ను నేను అంకితం చేసుకుంటాను. 2. నాతోటి దేశస్థులలో ఈ సందేశాన్ని వ్యాప్తి చేయడానికి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. 3. సర్దార్ వల్లభాయ్ పటేల్ దారి కథ చర్యల వల్ల సాధ్యమైన నా దేశాన్ని ఏకీకృతం చేయాలనే స్ఫూర్తితో నేను ఈ ప్రతిజ్ఞ చేస్తున్నాను. 4. నా దేశ అంతర్గత భద్రతను నిర్ధారించడానికి నా సహకారం అందించడానికి దృఢ సంకల్పంతో పనిచేస్తాను. 5)అనంతరం శాంతికి చిహ్నాలుగా జాతీయ జెండాను, స్వేచ్ఛ మరియు ఐక్యత వైపు అందరూ అడుగులు వేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. పస్రా ఎస్.ఐ.కమలాకర్,ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి,పిఎస్ఐలు ఆంజనేయులు, సతీష్ మధుకర్ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పౌరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు బైరాన్‌పల్లిలో.. రైతు ఇల్లు శిథిలం ఐదు లక్షల ఆస్తి నష్టం





**హసన్‌పర్తి, అక్టోబర్ 31 (జై భీమ్ న్యూస్)**

మొంథా తుఫాన్ ప్రభావంతో ఇటీవల వరంగల్ జిల్లాలో కురిసిన భారీ వర్షాలు గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత నష్టం మిగిల్చాయి. ముఖ్యంగా హసన్‌పర్తి మండల పరిధిలోని బైరాన్‌పల్లి గ్రామంలో వర్షాల తీవ్రత కారణంగా పలు కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఈ క్రమంలో గ్రామానికి చెందిన రైతు బండి శంకరయ్య నివాస గృహం పూర్తిగా శిథిలమై నేలమట్టమైంది. వర్షపు నీరు నిరంతరంగా గోడలపై పడటంతో ఇల్లు క్రమంగా కూలిపోయిందని స్థానికులు తెలిపారు. అదృష్టవశాత్తూ ప్రమాదం సంభవించిన సమయంలో కుటుంబ సభ్యులు బయట ఉండటంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. కానీ ఇంట్లో ఉన్న పత్తి, బియ్యం, గృహెూపకరణాలు, దుస్తులు, ఇతర విలువైన వస్తువులు పూర్తిగా దెబ్బతిన్నాయి. మొత్తం మీద సుమారు ఐదు లక్షల రూపాయల ఆస్తి నష్టం సంభవించినట్లు అంచనా వేస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే గ్రామస్థులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయం అందించారు. అనంతరం బాధితుడు బండి శంకరయ్య తన ఇల్లు శిథిలమైన విషయాన్ని మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్ఓ)కు తెలియజేశారు. ఘటనకు సంబంధించిన ఫోటోలు, వివరాలు జతచేసి ప్రభుత్వ సహాయం కోసం దరఖాస్తు సమర్పించారు. స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు కూడా బాధిత కుటుంబానికి తక్షణ సాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. వర్షాల తీవ్రతతో గ్రామంలోని మరికొన్ని ఇళ్లు కూడా పాక్షికంగా దెబ్బతిన్నాయని, అధికార యంత్రాంగం తక్షణమే గ్రామాన్ని సందర్శించి నష్టాలను అంచనా వేసి పరిహారం చెల్లించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం బైరాన్‌పల్లి గ్రామంలో ఇంకా తడి నేల, దెబ్బతిన్న రహదారులు, పడిపోయిన చెట్లు కనిపిస్తున్నాయి. రైతు బండి శంకరయ్య కుటుంబం తాత్కాలికంగా బంధువుల ఇంట్లో ఆశ్రయం పొందింది. గ్రామంలో విద్యుత్ సరఫరా కూడా అంతరాయంగా కొనసాగుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల ప్రాణాలు రక్షించడానికి, వర్షాల ప్రభావం తగ్గించడానికి మండల పరిపాలన, గ్రామ పంచాయతీ అధికారులు చర్యలు వేగవంతం చేయాలి అని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఓట్లడగానికి వస్తే కర్రుకాల్చి వాతపెట్టండి

**పదేళ్లుగా బిఆర్ఎస్, బిజెపి ఏం చేశాయో నిలదీయండి**
**ఎందుకు అభివృద్ధి చేయలేదో గట్టిగా అడగండి**
**నవీన్ యాదవ్ గెలిస్తే..అజారుద్దీన్ కూడా మీ వెంట ఉంటాడు**
**జూబ్లీహిల్స్ ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,అక్టోబర్31(జై భీమ్ న్యూస్):**

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం ఊపందుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తరఫున సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెహమత్ నగర్‌లోని పీజేఆర్ విగ్రహం వద్ద నుంచి సీఎం రోడ్‌షోలో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. రాజకీయల్లో ఒడిదొడుకులు, ఎత్తుపల్లాలు ఉంటాయి. అవకాశం అందరికీ అన్నిసార్లు రాకపోవచ్చు. అవకాశం వస్తే మన కోసం కష్టపడే వ్యక్తిని నెగ్గించుకోవాలి. అలా చేయకపోతే చారిత్రక తప్పిదమే అవుతుందన్నారు.కాబట్టి సెంటిమెంట్‌కు తావులేదని, జూబ్లీహిల్స్ అభివృద్ధిని కాంక్షించే వ్యక్తిని గెలిపించాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక్కడ నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే ఇద్దరు మంత్రులుగా నవీన్‌కు తోడుగా అజారుద్దీన్ కూడా మీ వెంట నడుస్తారని అన్నారు. మీకు ఏ సమస్య ఉన్నా చెప్పడానికి, పరిష్కరించడానికి వీరు పనిచేస్తారని అన్నారు. జూబ్లీహిల్ అభివృద్ధిని గత పదేళ్లుగా ఎందుకు పట్టించుకోలేదో బిఆర్ఎస్ చెప్పాలన్నారు. ప్రపంచమంతా జూబ్లీహిల్స గురించి తెలుసు..కానీ ఇక్కడ సమస్యలపై గతంలో మంత్రిగా ఉన్న కెటిఆర్ ఎందుకు పట్టించుకోలేదో అడగాలన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు బిజెపి నుంచి ఉననా బుడ్డ పైస కూడా తీసుకుని రాలేదన్నారు. వారు ఓట్లకోసం వస్తే సరాతం కాల్చి వాతలు పెట్టాలన్నారు. సెంటిమెంట్ పేరుతో ఆశీర్వదించాలని భారత రాష్ట్రసమితి ముందుకొచ్చింది. పీజేఆర్ అకాల మరణం చెందితే ఆనాడు ఎన్నిక ఏకగ్రీవం చేశారు. ఆనాడు పీజేఆర్ గౌరవార్థం రాజకీయ వైరుధ్యాన్ని చంద్రబాబు పక్కనపెట్టారు. ఆనాడు ఎన్నిక ఏకగ్రీవం చేయడానికి చంద్రబాబు సహకరించారు. కానీ, పీజేఆర్ కుటుంబంపై పోటీకి భారత రాష్ట్రసమితి అభ్యర్థిని నిలబెట్టింది. దుష్ట సంప్రదాయాన్ని తీసుకొచ్చింది భారత రాష్ట్రసమితి నేతలు కాదా..? అని రేవంత్ మండిపడ్డారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సచ్చిపోయి బీజేపీని గెలిపించిందని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలు బీజేపీకి ఓటేసి తెలంగాణలో 8 మంది ఎంపీలను గెలిపించారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కటేనని.. ఆ రెండు పార్టీలది ఫెవికాల్ బంధమన్నారు. బీఆర్ఎస్‌తో కలిసి జూబ్లీహిల్స్ అభివృద్ధికి బీజేపీ అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నది కేంద్ర మంత్రి కిషన్ రెడ్డేనని ఆరోపించారు. తెలంగాణ నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్, కిషన్ రెడ్డి తెలంగాణకు ఒక్క పైసా అయినా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. తెలంగాణ, జూబ్లీహిల్స్‌కు ఏం చేశారని బీజేపీ నేతలు ఇక్కడికి వచ్చి ఓట్లు అడుగుతారని నిలదీశారు. వెంగళరావు నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా సీఎం రేవంత్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామనే నమ్మకం ఉందన్నారు. రాజకీయాల్లో ఒడిదొడుకులు, ఎత్తుపల్లాలు ఉంటాయని.. అవకాశం అందరికీ అన్నిసార్లు రాకపోవచ్చన్నారు. అవకాశం వస్తే మన కోసం కష్టపడే వ్యక్తిని నెగ్గించుకోవాలని.. మనకోసం కష్టపడే వ్యక్తిని నెగ్గించుకోకపోతే చారిత్రక తప్పిదమే అవుతుందని అన్నారు. పీజేఆర్ కుటుంబపైనే అభ్యర్థిని నిలబెట్టిన బీఆర్ఎస్ కు ఇప్పుడు సానుభూతి ఓట్లు అడిగే హక్కు ఉందా..? అని రేవంత్ ప్రశ్నించారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కూడా బీఆర్ఎస్ సానుభూతి ముసుగులో గెలవాలని చూసిందని.. కానీ శ్రీగణెళిష్ తోనే కంటోన్మెంట్ అభివృద్ధి సాధ్యమని ప్రజలు అతడికి పట్టం కట్టారని అన్నారు. నాకు కుడి భుజంగా నవీన్ గెలుపును ఇవ్వండి.. అభివృద్ధి నేను చూపిస్తానన్నారు. రాబోయే 40 ఏళ్లు మీకు నవీన్ అండగా ఉంటాడని.. అతడిని భారీ మెజారిటీతో గెలిపియ్యండని విజ్ఞప్తి చేశారు. ఓట్ల కోసం బీఆర్ఎస్ నేతలు వస్తే కర్రుకాల్చి వాత పెట్టండని అన్నారు. సిఎం వెంట మంత్రి అజారుద్దీన్, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ 2025 భాగంగా వాకథాన్

**హన్మకొండ, అక్టోబర్ 31 (జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్%-%2025 కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబడుతున్నాయి. ప్రజా జీవితంలో నిష్ఠ, పారదర్శకత, బాధ్యతాయుతమైన వైఖరిని ప్రోత్సహించడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యం అని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నవంబర్ 1న ఉదయం 6 గంటలకు వాకథాన్ నిర్వహించబడుతుంది. ఈ వాకథాన్ హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం నుండి డా. బి.ఆర్. అంబేద్కర్ సర్కిల్ వరకు కొనసాగుతుంది. ఈ కార్యక్రమానికి హనుమకొండ ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి డా. కె.పట్టాభిరామారావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కార్యక్రమాన్ని విస్తృతంగా కవర్ చేయాలని విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి, వరంగల్ కోరారు.

# అఖండ భారత్ నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్




**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

నిజమైన దేశభక్తుడు సర్దార్ పటేల్ "అని కే. యూ మహిళా ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. భిక్షాలు అన్నారు. విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ కాలేజీ ప్రాంగణం లో "సర్దార్ వల్లభాబాయి పటేల్ 150 వ జయంతి" కార్యక్రమం లో ముఖ్య అతిదిగా పాల్గొని విద్యర్తిని లను ఉద్దేశించి ప్రసంగించారు, ఉక్కు మనిషి, అతని ఆలోచనలు నవ భారతానికి నాంది అయినవి అన్నారు,ఈ సందర్భంగా విద్యార్థిని ల తో "ఏకతా ప్రతిజ్ఞ" చేపించారు. ఈ సందర్భంగా బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం




**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

అవగాహనా తోనే ఆరోగ్యం" అని యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. భిక్షాలు ,అన్నారు. విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ కాలేజీ ప్రాంగణం లో, వరంగల్ ఇన్నర్ వీల్ క్లబ్ అద్వర్యం లో నిర్వహించిన "కాన్సర్ అవగాహన కార్యక్రమం" లో పాల్గొని విద్యార్థిని లను ఉద్దేశించి ప్రసంగించారు, భారత దేశం లో కాన్సర్ మహమ్మారి పెరిగి పోతుంది అన్నారు, మంచి ఆరోగ్యం తో, సానుకూల దృక్పదం తో ముందుకు పోవాలి అన్నారు, ఇన్నర్ వీల్ క్లబ్ బాధ్యులు నేరెళ్ళ%ఎ% శోభావతి తో పాటు విద్యార్థినిలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ తరువాత ఆరోగ్యమే మహా భాగ్యం" కే.యూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం

**జై భీమ్ న్యూస్ ( కే.యూ క్యాంపస్)**

విశ్వవిద్యాలయ ఉద్యోగి పి.పూలమ్మ, కామాటి ఉద్యోగ విరమణ కార్యక్రమం, కమిటీ హాల్ లో జరుగగా ముఖ్య అతిథిగా విచేసి ప్రసంగించారు, విశ్వవిద్యాలయ ఉద్యోగులు ఉద్యోగ విరమణ చేస్తున్న వారి పని విధానాలు, సమయపాలన ను కొనసాగించాలి అన్నారు, ఈ కార్యక్రమం లో హాస్టల్ డైరెక్టర్ డాక్టర్ ఎల్.పి.రాజ్ కుమార్, డాక్టర్ కోలా. శంకర్ తో పాటు పలువురు ఉద్యోగులు పాల్గొని పి.పూలమ్మ, కామాటి ని శాలువా, జ్ఞాపిక, బోకే తో సన్మానించారు. ప్రజా సంబంధాల అధికారి డాక్టర్.పృథ్వీ రాజు.వల్లాల సంయోజకులు గా వ్యవహరించారు.



జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem TV

# వివాహబంధంలోకి అడుగిడిన అభిషన్ జీవింత్



'టూరిస్ట్ ఫ్యామిలీ' చిత్రంతో దర్శకుడిగా తొలి అడుగులోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న అభిషన్ జీవింత్ . తాజాగా వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. శుక్రవారం ఉదయం తన ప్రియురాలు అక్కీలతో కలిసి ఏడడగులు వేశాడు. 'టూరిస్ట్ ఫ్యామిలీ' ప్రీ-రిలీజ్ వేడుకలో అభిషన్ తన ప్రియురాలు అక్కీలపై ప్రేమను వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అక్టోబర్ 31న నన్ను పెళ్లి చేసుకుంటావా? అంటూ ప్రపోజ్ చేసి అందరిని షాక్‌కి గురిచేశాడు. అయితే చెప్పిన డేట్ ప్రకారమే నేడు అక్కీలను వివాహం చేసుకున్నాడు అభిషన్. ఈ జంటకి పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరోవైపు ఈ యువ దర్శకుడికి 'టూరిస్ట్ ఫ్యామిలీ' చిత్ర నిర్మాత మాగేశ్ రాజ్ పాసిలియన్ ఒక అద్భుతమైన బహుమతి ఇచ్చారు. తమ తొలి చిత్రానికి మెగా విజయాన్ని అందించినందుకు కృతజ్ఞతగా ఆయన అభిషన్‌కు లగ్జరీ బీఎండబ్ల్యూ కారును వెడ్డింగ్ గిఫ్ట్‌గా అందించారు. దర్శకుడిగా మెప్పించిన అభిషన్ ఇప్పుడు నటుడిగా మెప్పించేందుకు సిద్ధమవుతున్నారు. మలయాళ నటి అనస్వర రాజన్‌తో కలిసి హీరోగా నటిస్తున్న తన తదుపరి చిత్రం షూటింగ్ కూడా పూర్తయింది. రజనీకాంత్ కుమార్తె సౌందర్య రజనీకాంత్ నిర్మాణ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

# వేడుకగా నారా రోహిత్ వివాహం

## హాజరైన నారా చంద్రబాబు దంపతులు

టాలీవుడ్ యంగ్ హీరో నారా రోహిత్ ఓ ఇంటి వాడయ్యడు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అతిరథ మహారాధుల సమక్షంలో ప్రేయసి శిరీష మేడలో మూడు ముళ్ళు వేసాడు నారా రోహిత్. గతేడాది అక్టోబర్ లో నారా రోహిత్- శిరీష్ ల నిశ్చితార్థం జరిగింది. సరిగ్గా ఏడాది తర్వాత ఇప్పుడు పెళ్లి బంధంతో ఒక్కటి అయ్యారు. శిరీషా స్వస్థలం పల్నాడు జిల్లా రెంటచింతల. ఆస్ట్రేలియాలో ఉన్నత విద్యని అభ్యసించిన శిరీష నటన పై మక్కువతో టాలీవుడ్ లో అడుగుపెట్టింది. నారా రోహిత్ ప్రధాన పాత్రలో నటించిన ప్రతినిధి-2 సినిమాలో రోహిత్ ప్రియురాలిగా నటించింది. అదే సమయంలో వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. అదే విషయాన్ని ఇంటి సభ్యులకు చెప్పారు. వారి అంగీకారంతో ఇప్పుడు వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టారు. కాగా ఈ వేడుకకు అటు రాజకీయ, సినీ ప్రముఖులు హాజర్యయారు. రోహిత్ వివాహ వేడుకకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన సతీమణి భువనేశ్వరి దగ్గరుండి అన్ని కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే నారాలోకేష్ దంపతులు, నందమూరి బాలకృష్ణ దంపతులు నూతన జంటను ఆశీర్వదించారు. యంగ్ హీరోలు మంచు మనోజ్, బెల్లంకొండ శ్రీనివాస, శ్రీ విష్ణు ఈ వేడుకకు హాజరయి రోహిత్ దంపతులకు విషెష్ తెలిపారు. వీరితో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు ఈ వేడకలో పాల్గొని వధూవరులను దీవించారు.



# కొత్త అనుభూతిని పంచిన బాహుబలి..ది ఎపిక్




'బాహుబలి' సినిమాల్లో కథ అందరికీ తెలిసిందే. ఈసారి కథ కంటే కూడా మహిష్మతి ప్రపంచాన్ని మరోసారి పెద్ద తెరపై చూడటానికీ, రెండు భాగాలు కలిపి చూసినప్పుడు పాత్రలు పంచే ఆ అనుభూతి ఎలా ఉంటుందో అస్వాదించడానికీ వెళతారు ప్రేక్షకులు. అయితే కథ తెలిసినవాళ్లకయినా.. తెలియని వాళ్లకైనా సరే 'బాహుబలి : ది ఎపిక్' ఓ కొత్త సినిమా చూసిన అనుభూతిని పంచుతుంది. అందరినీ మరోసారి మాహిష్మతి ప్రపంచంలో లీనం చేసి, పాత్రలతో కలిసి ప్రయాణం చేయించారు దర్శకుడు రాజమౌళి. అలాగని ఇందులో కొత్త సన్నివేశాలేమీ జోడించలేదు. ఒకట్రెండు డైలాగులు తప్ప అదనంగా ఏమీ ఉండవు. రాజమౌళి తెరపై చూపించిన మాహిష్మతి రాజ్యాన్ని దాని పాలనకు సంబంధించిన రెండు పార్ట్‌లను కలిపి ఒక్కటిగా చూపారు. ఇప్పుడు ఆ రెండు భాగాల్ని కలిపి చూస్తునప్పుడు.. ఒకవైపు థ్రిల్ చేసే హీరోయిక్ హై మూమెంట్స్, మరోవైపు కథలోని భావోద్వేగాలు మనసుల్ని కట్టిపడేస్తూ ఎపిక్ అనుభవాన్ని పంచుతుంది. సినిమాని కొత్తగా ఎడిట్ చేసినా.. స్క్రీన్‌ప్లేలో మార్పులేమీ లేవు. తొలి భాగం సినిమాని ప్రథమార్ధంలోనూ, రెండో సినిమాని ద్వితీయార్ధంలోనూ చూపించారు. ప్రథమార్ధంలో పచ్చబొట్టేసినా పాటతోపాటు, శివుడు, అవంతిక పాత్రల మధ్య లవ్ ట్రాక్‌కి కోత పెట్టారు. ఆ ఎపిసోడ్ కథనంతా రాజమౌళి తన వాయిస్ ఓవర్‌తో చెప్పేశారు. ఆ తర్వాత కీలక సన్నివేశాల్ని చూపిస్తూ కథని వేగంగా చెప్పే ప్రయత్నం కనిపిస్తుంది. ప్రథమార్ధంలో యుద్ధం ఎపిసోడ్స్‌నీ కొంచెం కుదించి చూపించారు. దాంతో అవి మరింత పదునుగా అనిపిస్తాయి. కట్టప్ప బాహుబలిని ఎందుకు చంపాడో తెలుసుకునేందుకు ఇప్పుడు రెండేళ్లు ఎదురు చూడాల్సిన అవసరం లేదని సూచిస్తూ తొలి భాగాన్ని ముగించారు. 'బాహుబలి: ది కన్‌క్లూజన్' కథతో ద్వితీయార్ధాన్ని భావోద్వేగ భరితంగా చూపించి ప్రేక్షకులను మరోసారి కట్టిపడేశారు. ప్రతి ఎపిసోడ్ హైలెట్‌గా నిలుస్తుంది. రెండు భాగాల్లో తొంభై నిమిషాలకుపైగా సన్నివేశాలను తొలగించినా ఆ ప్రభావం సినిమాపై పెద్దగా కనిపించనివ్వకపోవడం విశేషం. ఒక సినిమాలో అమాంతం సన్నివేశాలు మారినప్పుడు సంగీతం పరంగానూ, విజువల్ కోణంలోనూ సమస్యలొస్తుంటాయి. ఆ విషయాలపై ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకుని రీవర్క్ చేసినట్టు అనిపిస్తుంది. చాలా రోజుల తర్వాత పెద్ద తెరపైన ప్రభాస్ రాయల్ లుక్‌ని చూడటం అభిమానులకైతే ఓ పండగ అనుభవమే. ప్రభాస్ ని మళ్లీ అలాంటి డైనమిక్ లుక్‌లో, అంత హుషారుగా ఎప్పుడెప్పుడు చూస్తామా అనే ఆశని, ఉత్సుకతని రేకెత్తిస్తుందీ చిత్రం. భల్లాలగా రానా దగ్గుబాటిని తప్ప మరొకరిని ఊహించుకోలేం అన్నట్టుగా ఆయన అభినయం మరోసారి మైమరిపిస్తుంది. కీరవాణి సమకూర్చిన సంగీతం కొత్త హంగుల్ని అద్దుకుని మరింత కొత్తగా వినిపించింది. నేపథ్య సంగీతం మరో స్థాయిలో ఉంది. మారిన సాంకేతికతకి అనుగుణంగా సంగీతం, విజువల్స్‌కు కొత్త హంగుల్ని సంతరించుకోవడం 'ది ఎపిక్'కి మరింతగా కలిసొచ్చింది. ఎడిటింగ్ బాగా కుదిరింది. రెండు భాగాలను కలిపి ఒక సినిమాగా తీసుకొచ్చే ఓ కొత్త దారిని 'బాహుబలి: ది ఎపిక్' చూపించింది.

# అఖండ-2 కోసం థమన్ మాస్ థీమ్

నందమూరి బాలకృష్ణ హీరోగా, బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'అఖండ 2: తాండవం' చిత్రంపై భారీ అంచనాలు అంతకంతకు పెరుగుతూ ఉన్నాయి. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, గ్లింప్స్ చిత్రంపై భారీ హైప్ క్రియేట్ చేశాయి. ఇప్పటికే థమన్ 'అఖండ' సినిమా మ్యూజిక్‌తో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసి ఇప్పుడు 'అఖండ 2' కోసం మరింత పవర్‌ఫుల్, డివైన్ టోన్ సృష్టిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాటలు, సంగీతంపై దృష్టి పెట్టిన తమన్ శ్లోకాలు వల్లించడంలో ఉద్దండులైన వారిని రంగంలోకి దింపుతున్నాడు. ఇప్పటికే ఉత్తరాది నుంచి మిశ్రా బ్రదర్స్ ను తీసుకు రాగా తాజాగా సర్వేపల్లి సిస్టర్స్ ను తెర మీదకు తీసుకు వచ్చాడు. 'అఖండ 2: తాండవం' కోసం థమన్ అందిస్తున్న శక్తిమంతమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌ను మరింత అద్భుతంగా మార్చేందుకు సర్వేపల్లి సిస్టర్స్ గాత్రాన్ని పాటల కోసం వాడుతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. బాలయ్య ఎంట్రీ సీన్స్ కోసం ప్రత్యేకమైన శివతాండవ రాగాల కలయికతో థమన్ ఒక ఆధ్యాత్మిక మాస్ థీమ్ రూపొందిస్తున్నారు. ఫ్యాన్స్ ఇప్పటికే థమన్ సోషల్ మీడియాలో షేర్ చేసిన చిన్న సౌండ్ స్నిప్ వల్ల ఎగ్జైట్ అవుతున్నారు. బోయపాటి, బాలయ్య కాంబినేషన్ మరోసారి రికార్డులు తిరగరాయ బోతుందన్న నమ్మకం అభిమానుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం సినిమా షూటింగ్ చెన్నై పరిసరాల్లో జరుగుతుండగా, మ్యూజిక్ మరియు బ్యాక్‌గ్రౌండ్ వర్క్ సమాంతరంగా సాగుతోంది.




# పెద్ది కొరియోగ్రాఫర్‌గా జానీమాస్టర్

## రేప్ కేసు నిందితుడిని తీసుకోవడంపై రచ్చ

మైనర్ బాలికపై అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొని గతంలో జైలు జీవితం గడిపిన ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ రీఎంట్రీపై టాలీవుడ్‌లో పెద్ద దుమారం రేగుతోంది. ఆయన ప్రస్తుతం గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'పెద్ది'కి కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తుండగా అతడిని చిత్రబృందం నియమించడంపై నెట్టింట తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొని, పోక్సో చట్టం కింద అరెస్ట్ అయిన వ్యక్తికి మళ్లీ సినీ పరిశ్రమలో పెద్ద హీరో సినిమాలో పనిచేసే అవకాశం ఎలా ఇస్తారంటూ నెటిజన్లు, సినీ వర్గాలు తీవ్ర స్థాయిలో ప్రశ్నిస్తున్నాయి. సినిమా అనేది సమాజంపై బలంగా ప్రభావం చూపే మాధ్యమం. అటువంటి మాధ్యమంలో మహిళలపై నేరాలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తులను తిరిగి తీసుకోవడం ద్వారా టాలీవుడ్ ఎలాంటి సందేశం ఇవ్వదలుచుకుందని పెద్ది చిత్ర బృందంని పలువురు నిలదీస్తున్నారు. రామ్ చరణ్ వంటి అగ్ర హీరోలతో పాటు మైత్రీ మూవీ మేకర్స్ వంటి అగ్ర నిర్మాణ సంస్థలు నైతిక విలువలను మర్చిపోయి.. వివాదాస్పద వ్యక్తులకు పని కల్పించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. కేవలం ప్రతిభ ఉందనే కారణంతో తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొన్నవారిని ప్రోత్సహించడం సినీ పరిశ్రమ నైతికతను ప్రశ్నిస్తోందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 'పెద్ది' వంటి పాన్ ఇండియా ప్రాజెక్టులో జానీ మాస్టర్‌కు అవకాశం ఇవ్వడం, టాలీవుడ్ పరిశ్రమలో 'మీ టూ' ఉద్యమం స్ఫూర్తిని, మహిళా భద్రత పట్ల ఉన్న నిబద్ధతను నీరుగార్చిందని నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

